# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 మంగళవారం 18 మార్చి 2025

DIGITAL EDITION


## ఫలించిన తెలంగాణ ప్రజాప్రతినిధుల పోరాటం..





ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. మార్చి 24వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయించనున్నట్లు తెలిపింది.సోమ, మంగళవారాల్లో తెలంగాణ నుంచి వచ్చే సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయించనున్నారు. బుధ, గురువారాల్లో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కేటాయింపు ఉంటుంది. ప్రజాప్రతినిధి ఒకరికి ఒక రోజుకు ఒక సిఫారసు లేఖకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఒక్కో లేఖపై ఆరుగురికి మించకుండా టీటీడీ దర్శనం కేటాయించనుంది.ఏపీ ప్రజా ప్రతినిధులకు ఇకపై సోమవారం దర్శనానికి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని టీటీడీ తెలిపింది. దానికి బదులుగా శనివారం నాడు ఆదివారం దర్శనం కొరకు లేఖలు స్వీకరించనున్నట్లు టీటీడీ తెలిపింది. సుదీర్ఘంగా చర్చించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ మార్పులను దృష్టిలో ఉంచుకొని సిబ్బందికి సహకరించాలని భక్తులను టీటీడీ కోరింది.

## కేటీఆర్ ను కలిసిన తీన్మార్ మల్లన్న



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరకు బీఆర్ఎస్, బీజేపీతోపాటు సొంతంగా ఎన్నికల్లో పోటీచేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపడు నవీన్‌కుమార్..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన రాజకీయ నేతగా కన్నా.. యూట్యూబర్‌గానే ఎక్కువ మందికి తెలుసుకు, మాజీ సీఎం కేసీఆర్, ముఖ్యమైన మంత్రి కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై విరుచుకుపడుతూ.. వారి పనులు విమర్శిస్తూ ప్రజలకు చేరువయ్యారు. కేసీఆర్, కేటీఆర్‌ను అయితే బండ బూతులు తిట్టారు. కేసీఆర్ పాలనను పూర్తిగా తప్పు పట్టారు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేశాక బీసీ గలం అందుకున్న మల్లన్న.. తాజాగా కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు)ను కలవడం చర్చనీయాంశమైంది. తీన్మార్ మల్లన్నను బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ముప్పు తిప్పలు పెట్టింది. ఆయన యూట్యూబ్ స్టుడియోపై దాడి చేయించింది. ఇంత ఇబ్బంది పడ్డ తీన్మార్ మల్లన్న ఇప్పుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలవడం చర్చనీయాంశంగా మారింది.

## నన్ను ఓడించేంత సీన్ లేదు..

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ జీవితంలో నన్నెవరూ ఓడించలేదని, గతంలో జరిగిన పరాజయాలకు తానే కారణమని స్పష్టం చేశారు2004, 2019 ఎన్నికల్లో పార్టీకి ఎదురైన ఓటమికి తన పద్ధతులు, పనితీరు, ఎమ్మెల్యేలతో సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణమని వెల్లడించారు. "పని, పని అంటూ నేను పని చేశాను. కానీ, కొన్ని కీలకమైన విషయాల్లో సమన్వయం లోపించడమే ఓటమికి కారణం" అని సీఎం చంద్రబాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. తన విధానాలపైనే పూర్తి నమ్మకం ఉందని, ప్రజల కోసం నిరంతరం పని చేయడంలో ఎలాంటి రాజీపడనని, రాజకీయంగా ఎదురైన ఓటములు తాను చేసిన పనులను కించపరిచేలా కాకుండా మరింత ముందుకు సాగేలా మార్పులే తెచ్చాయని అన్నారు."ఎప్పటికీ ప్రజలతోనే ఉండాలి. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. కానీ, దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెడితే, ఓటమికి ఆస్కారం ఉండదు" అని చంద్రబాబు పేర్కొన్నారు. తన హయాంలో అమలు చేసిన పలు సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధికి కొత్త మార్గాన్ని చూపాయని, ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు, ఐటీ రంగంలో చేసిన విప్లవాత్మక ప్రగతి గురించి ఆయన ప్రస్తావించారు. "గతంలో మనం తీసుకొచ్చిన సంస్కరణలు ప్రపంచానికి మార్గదర్శకంగా మారాయి. తెలుగువారి ప్రతిభను గ్లోబల్ స్థాయిలో చాటిచెప్పేలా చేశాయి" అని అన్నారు.



## హైడ్రాపై జడ్చర్ల ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు.

ప్రజా గొంతుక డెస్క్ హైడ్రాయంత్రాంగంపై అధికార పార్టీ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.సోమవారం అనిరుధ్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు.హైడ్రా కమిషనర్ రంగనాథ్ కాల్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదన్నారు. ఎమ్మెల్యేకే హైడ్రా కమిషనర్ స్పందించకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మ్యాన్ హట్టన్ ప్రాజెక్టుపై మరోసారి సీఎంకు ఫిర్యాదు చేస్తానని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.



## నిరుద్యోగులకు అదిరిపోయే న్యూస్..




ప్రజా గొంతుక డెస్క్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు రుణాలివ్వనుంది సర్కార్. మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 6 నుంచి మే31 వరకు దరఖాస్తులు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలు మంజూరు చేయనుంది ప్రభుత్వం. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు ఇవ్వనుంది.ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం గరిష్ఠంగా 3 లక్షల వరకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వనుంది. కేటగిరి 1,2,3 వారీగా రుణాలివ్వనుంది. కేటగిరీ 1 కింద రూ.లక్ష వరకు లోన్ 80 రాయితీ ఉంటుంది. కేటగిరి 2 కింద రూ.2లక్షల వరకు రుణం 70 శాతం రాయితీ, కేటగిరి 3 కింద రూ. 3 లక్షల లోపు రుణం 60 శాతం రాయితీతో ఇవ్వనుంది.జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో మండల స్థాయిలో అధికారుల కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేసి ఫైనల్ జాబితా ప్రకటిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మందికి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటున 4,200 మందికి లబ్ధి చేకూరనున్నట్లు తెలుస్తోంది.

## వైయస్సార్ జిల్లా పేరు మారుస్తూ నిర్ణయం




ప్రజా గొంతుక డెస్క్ సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైఎస్ఆర్ జిల్లా పేరును మార్చారు. ఈ మేరకు కొత్త పేరును యాడ్ చేశారు. ఇప్పటి వరకు ఉన్న వైఎస్ఆర్ జిల్లాను ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగగా.. అందులో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు యాడ్ చేస్తూ కెబినెట్ ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. దీంతో ఇక నుంచివైయస్సార్ జిల్లాను వైయస్సార్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. అయితే గతంలో వైఎస్ఆర్ కడప జిల్లాగానే దీనికి పేరు ఉండేది. కానీ గత టెర్మ్‌లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ జిల్లా పేరులోని కడప తొలగించి.. వైఎస్ఆర్ జిల్లాగా మార్చారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బండారి గంగాధర్.

గ్రామ ప్రజల యోగక్షేమాలు తనకు ముఖ్యం బండారి గంగాధర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 17:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన పిల్లి గోనయ్య మరణ వార్త విన్న బిసి నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ పిల్లి గొన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.అలాగే వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి అంత్యక్రియలకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న నాతోని సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారి ముత్యాలు గుల్లయ్య గారి కిష్టయ్య, పిల్లి చంద్రయ్య, పిల్లి రామాంజనేయులు,కానుకుంట బాలయ్య,మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు, పిల్లి నరసింహులు పిల్లి మధు, గుర్రాల గణేష్, బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,బండారి సాయి కిరణ్,పిల్లి శివకుమార్, పిల్లి చంద్రయ్య,కానుకుంట నర్సింలు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక న్యూస్



మర్రిగూడ ప్రతినిధి పోల మల్లయ్య. మర్రిగూడ మండలం కొట్టాల గ్రామపంచాయతీలో కార్మికుడు ఉబ్బు నరసింహ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, 20వేల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంట కవిత యాదయ్య, నేర్లకంటి యాదయ్య, ఎంఏ సి డైరెక్టర్ మల్లేష్, విష్ణు యాదయ్య ,రాములు, ముత్యాలు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేల

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట//



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బొమ్మకూర్ యందు స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ వృత్తికి ఉన్నటువంటి ఔన్నత్యం గురించి చిన్నారులు తమ ఉపన్యాసాలలో వ్యక్తం చేశారు. అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా ఉత్తమమైనదని ఎంతో క్రమశిక్షణ విషయ పరిజ్ఞానం నాయకత్వ లక్షణాలు ఉన్నప్పుడు ఉపాధ్యాయులుగా రాణించడం జరుగుతుందని కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు గారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక , గ్రామ కార్యదర్శి సుజాత హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు చాలా చక్కగా బోధన చేశారని ఈ సందర్భంగా చిన్నారులను అభినందించారు. ఉపాధ్యాయులుగా వివరించిన చిన్నారులను పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులైన మాజీ ఎంపీటీసీ తిరుపతి మరియు సాయిలు చిన్నారులను సన్మానించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. కృష్ణవేణి, రాజా కిరణ్, ఆరోగ్యమేరి,అంగన్వాడీ టీచర్ నాగమణి, తల్లిదండ్రులు రమేష్ ,సంజీవ, మంగ్య, ఆశ మధ్యాహ్న భోజన సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లి గోనయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవ రెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 17:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన పిల్లి గోనయ్య మరణించడం ఎంతో బాధాకరమైన విషయం ఇలాంటి మంచి మనిషి గ్రామాన్ని విడిచిపోవడం ఎంతో తీరనిలోటు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తున్నాం.విషయం తెలుసుకున్న పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవ రెడ్డి వారి పార్థిహదేహానికి నివాళులు అర్పించి వారికి ప్రగాఢ సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి తన వంతుగా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,పిల్లి మధు, గుర్రాల బాలేష్, పెద్దపల్లి సతీష్,గొల్ల స్వామి , పిల్లి నరేష్ ,బాసంపల్లి నరసింహులు,గులయ్యగారి రాములు , పిల్లి ఏసాములు,పిల్లి రామాంజనేయులు , పిల్లి సత్తయ్య , గాండ్ల ఆంజనేయులు , పిల్లి సుధాకర్ , తలారి హనుమంతు , గుల్లయ్యగారి రవి,పిల్లి సురేష్ , బుర్ర వినయ్,ముస్కురి కన్నయ్య , సంద్ర విష్ణు,భవీన్ రెడ్డి, గ్రామ పెద్దలు ఉన్నారు.

# గ్యాస్ చిల్లర లెక్కలు మానాలి.

ప్రజా గొంతుక న్యూస్ మర్రిగూడ.



గ్యాస్ ఏజెన్సీలు అధిక మొత్తంలో వసూలు చేస్తే వారిపై చర్య తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంటు డిప్యూటీ తాసిల్దారు రఘునందన్ హెచ్చరించారు. రఘునందన్ మాట్లాడుతూ ఏజెన్సీలు గ్యాస్ సరఫరాను డెలివరీ బాయ్ కి వదిలేయడంతో వారు ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకున్నారని అన్నారు.వినియోగదారులు గిడ్డెంకి వచ్చి గ్యాస్ బండ తీసుకుంటే రిబేట్ అడిగే హక్కు ఉందని రఘునందన్ తెలియజేశారు. ఈ దోపిడీకి చెక్ పెట్టాలని ఎన్ఫోర్స్మెంట్ డిటి రఘునందన్ గ్యాస్ ఏజెన్సీలను హెచ్చరించారు.



# అనాధ పిల్లలకు అండగా నిలిచిన హైదరాబాద్ వాస్తవ్యులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 17( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్,మండల పరిధిలోని చర్ల గార్లపాడు గ్రామంలో వీరేశ్ దంపతులు మరణించగా వారి పిల్లలు ముగ్గురు అనాధలుగా మారారు. వారు అనాధలు కాదు మేమున్నామని అనేక మంది దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకుంటున్నారు. గ్రామానికి చెందిన ఈదన్న గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన వారిచే రూ.56వేల నగదు,50 కిలోల బియ్యం అందజేసి వారికి తోడుగా నిలిచారు. వారిని ఆర్థికంగా ఆదుకున్న వారిలో మహేష్ కాగడా 2100, శివరాం 2100, రాకేష్ గౌడ్ 2000, సునీల్ కుమార్ 2100, శ్రీనివాసులు 2100, కానిస్టేబుల్ నరేష్ 3వేలు, అసద్ ఖాన్ 5000, నాగమల్లేశ్వరరావు 5000, అభినవ్ కొటారి 5000, యాదగిరి 5000, శ్రావణ్ 5000, లక్ష్మారెడ్డి 5000, ఎం శ్రీను 2000, రాకేష్ 50 కిలోల రైస్, పూణే గోపి 5000, బాలరాజు 2100 అందజేశారు.

# డిజేబుల్ వెల్ఫేర్ ( ఈ ఆర్ ఎస్).

కింద అప్లై చేసుకున్న దివ్యాంగులకు...-మల్దకల్ ఎంపీడీవో ఆఫీస్ లో నేడు సర్టిఫికెట్ల వెరిఫికేషన్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 17( ప్రజా వంతుగా):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిజేబుల్డ్ వెల్ఫేర్ కింద ప్రతి దివ్యాంగులకు వివిధ రకాలకు ఆన్లైన్లో 50వేల రూపాయల లోన్లకు అప్లై చేసుకున్న దివ్యాంగులకు మల్దకల్ ఎంపీడీవో ఆఫీస్ నందు ఆన్లైన్లో అప్లై చేసుకున్న ప్రతి ఒక దివ్యాంగులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఒక కాఫీ జిరాక్స్ ఉండాలని అన్నారు. తదుపరి ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, సిడిపిఓ హేమలతల ఆధ్వర్యంలో1. సదరం సర్టిఫికెట్,2 చదువుకున్న సర్టిఫికెట్,3. కులం సర్టిఫికెట్,4. ఆదాయం సర్టిఫికెట్,5. రేషన్ కార్డు ఆధార్ కార్డు,6. ఆన్లైన్లో అప్లై చేసిన స్టేటస్,7. రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ ఇవి వెరిఫికేషన్ చేసాము అని తెలిపారు.

# దంతన్ పల్లిలో ఆర్థిక సహాయం చేసిన చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 17:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కన్నారం బుచ్చయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది గ్రామస్తుల ద్వారా మన ప్రియతమ నాయకుడు ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నగారికి గ్రామస్తులు చెప్పడం జరిగింది వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్ల లింగం మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు,యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ సంబందించిన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పలు వివాహ శుభకార్యాలకు హాజరైన డా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ లోని ఎస్ ఆర్ గార్డెన్స్ నందు జరుగుతున్న గోవింధపురం గ్రామానికి చెందిన కళ్యానపు నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను కానుకగాఅందించారు. అనంతరం మధిర లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న నాగవరప్పాడు గ్రామానికి చెందిన ఉపాద్యాయులు పిల్లి నరసింహారావు కుమారుడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ కటికల సీతరామి రెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, తమ్మరపు బ్రహ్మం తోటకూర వెంకటేశ్వర్లు ఎనిగల మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియమకాలలో ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయాలి...

కనకపుడి శీను మాదిగ ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధ కల్పించడమే కాకుండా భర్తీ చేయబోతున్న గ్రూప్, 1,2,3,4, ఉద్యోగాల నియామకాలలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మధిర మండల కేంద్రంలో గత 7 రోజులుగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహిస్తున్నారు దీక్షలను రాయబారపు దాసు మాదిగ ఆధ్వర్యంలో జరగ. ముఖ్యఅతిథిగా కనకపుడి శీను మాదిగ పాల్గొని మాట్లాడుతూ వర్గీకరణ కోరుకుంటున్న మాదిగ మరియు అనుబంధ కులాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు అన్యాయం చేయకుండా ఉద్యోగ నియమకాలలో వర్గీకరణను అమలు చేయాలని కోరినారు, వర్గీకరణను అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడితె మాదిగ మరియు వర్గీకరణ కోరుకుంటున్న కులాలకు తీవ్రమైన్న అన్యాయం చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిలుస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజా మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకన్న మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు స్వామి మాదిగ లంక బాబురావు మాదిగగట్టి గుండె జనార్ధన్ మాదిగ నాగయ్య మాదిగ పుట్ట గోపి మాదిగ దోర్నాల ఆంజనేయులు మాదిగ కనకపుడి పవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తై బజారు,గింజల మార్కెట్ వేలంపాట

మొత్తంగా ఆదాయం రూ.5.29 లక్షలు ప్రజా గొంతుక (పాపన్నపేట మార్చ్ 17)



పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం తైబజారు,గింజల మార్కెట్ గూర్చి వేలం పాట నిర్వహించారు.తై బజారు రూ.5.06 లక్షలకు అప్సర్,గింజల మార్కెట్ రూ. 23 వేలకు కిషన్ రెడ్డి హక్కుని పొందారు.ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారిడిఎల్ పివో సురేష్ బాబు,ఇంచార్జ్ ఎంపీవో పరమేశ్వర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాయిమ్,మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ కో ఆప్షన్ గౌస్ మాజీ ఉపసర్పంచ్ ఎండి ఖలీం మియా తదితరులు ఉన్నారు.

# ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో ఎస్సీ వర్గీకరణ వర్తింపచేయాలి - సునీల్ మాదిగ

-మాట నిలబెట్టుకోకుంటే రాజకీయ పతనం రేవంత్ కు తప్పదు..-మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు.. ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి//మంద అశోక్





బోనకల్ మండల కేంద్రంగా తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న 7వ రోజు రిలే నిరసన దీక్షలు ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారుడు తోటపల్లి సాల్మన్ మాదిగ (మాజీ) సోమవారం నాడు ప్రారంభించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ,ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ ఉద్యోగ నియమకాలలో ఎస్సీ వర్గీకరణను వర్తింపచేయాలని అలా చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాట తప్పినట్లు అవుతుందని ఎస్సీ వర్గీకరణ అంటేనే విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగంలో మరియు ఉద్యోగ రంగంలో వాటా ఇవ్వకుండా ఉద్యోగ నియమకాలు చేపడితే అది మాదిగలను మోసం చేసినట్టేనని కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ పతనం తప్పదని సునీల్ మాదిగ మాదిగ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ, ఎంఎస్పి బోనకల్ మండలం అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, బోనకల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల మాజీ అధ్యక్షులు మంద అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ బోనకల్ మండలం అధికార ప్రతినిధి మాగి ముఖేష్ మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు మర్రి కంటి గంగాధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ బోనకల్ మండలం ఉపాధ్యక్షులు తాలూరి ప్రకాశం మాదిగ, మండల నాయకులు బలుగూరి వెంకటేశ్వర్లు మాదిగ, తోటపల్లి రాజశేఖర్ మాదిగ, మంద వెంకటేశ్వర్లు మాదిగ, గార్లపాటి సాంబన్న మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు వేతనం పెంచండి.

మల్దకల్ తహశీల్దార్ సాహిదా బేగంకు వినతి పత్రం, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి17( ప్రజా గొంతుక):







జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో తాహశిల్దార్ ఆఫీస్ నందు నేడు ఆశ వర్కర్లు నిరసన తెలుపుతూ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం18000లు.. ఫిక్స్ వేతానం నిర్ణయించాలి. ప్రమోషన్, పిఎఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనేపరిష్కరించాలనికోరుతూ...మల్దకల్ మండల పరిధిలో ఉండే ఆశ కార్యకర్తలు అందరూ మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉండే ఆశ వర్కర్లకు ఫీక్షుడు వేతనం 18000/లు ఇవ్వాలని ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేసాము అని అన్నారు. సమ్మె సందర్భంగా (09-10-2023న హైదరాబాద్ కోఠి కమిషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించాము అని గుర్తు చేశారు. ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఆశ వర్కర్ల సమస్య పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు అందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఆనాడు హామీ ఇచ్చారు. డైరెక్టర్ గారి హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశ వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించుకున్నారు. వీటితోపాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫాటోలో ఆశ వర్కర్లకు వేతనం పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2024 ఫిబ్రవరి 9న జులై 30న డిసెంబర్ 10న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు ఆశల ధర్నా చర్చల సందర్భంగా ఆరోగ్య శాఖ కమిషనర్ స్పందిస్తూ.. 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని మట్టి ఖర్చులు 50 వేలు ఇస్తామని రిటర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు కూడా ఇస్తామని టార్గెట్స్ రద్దు చేస్తామని ఆరోజు నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వం పరిష్కార కోసం కృషి చేస్తామని చెప్పారు. హామీలను ప్రింటెడ్ రిజిస్టర్స్ ఇచ్చారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కూడా ఆశా వర్కర్ల ప్రస్తావన లేవనేతాలని నియోజకవర్గ శాసనసభ్యులను ఆశా వర్కర్లు కోరుతున్నారు. మరియు వెంటనే ఆశ వర్కర్లకు ప్రభుత్వం వేతనం పెంచి ఆదుకోవాలని నేడు మల్దకల్ మండల్ తాహశిల్దార్ ఆఫీస్ ముందు నిరాశన కార్యక్రమం ఆశ వర్కర్లు చేపట్టారు.

# రైల్వే అండర్ మోరి ప్రాంతాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలో లడక్ బజార్ నందు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రైల్వే అధికారులు పనులు చేపట్టారు కానీ రైల్వే అండర్ బ్రిడ్జి డిజైన్, ప్లానింగ్ మార్చడం వల్ల లడక బజారులోని 18డివిజన్ లోని నివాస గృహాలపై వరద ప్రభావం అధికంగా ఉంటుందని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేసి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తెలపడం జరిగింది. సూరంశెట్టి కిషోర్ మరియు కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైల్వే వారు నిర్మిస్తున్న ప్లానింగ్ లో లోపాలు ఉన్నాయని గుర్తించారు. ప్లానింగ్ మార్చి చేపట్టాలి అని సూచించారు. ఇలాగే నిర్మాణం చేస్తే లడక బజారులో దాదాపు రెండు వందల ఇళ్లు వరదలు వచ్చినప్పుడు జలమయమవుతాయని పాదచారులకు స్కూల్ విద్యార్థులకు నిత్యం తిరిగే ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని పాత పద్ధతిలోనే అండర్ బ్రిడ్జి వద్ద రోడ్ నిర్మాణం చేపట్టాలని అన్నారు.. ఈ విషయాన్ని రైల్వే అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేశారు.. వారు స్పందించి పరిశీలించి డిజైన్ మార్చటానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన ప్రజలకు అండగా ఉంటుందని ప్రజలకు అన్యాయం జరగనీయమని మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి అయినా సరే ఈ సమస్యను పరిష్కరిస్తామని సూరంశెట్టి కిషోర్ ప్రజలకు హామీ ఇచ్చారు.మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల కిసాన్ సెల్లు అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ నాయకులు సంపసాల రామకృష్ణ పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు బాహటం వనజ వనపర్తి కళావతి, బాహటం శ్రీనివాసరాజు మొదలవారు పరిశీలించటం జరిగింది.



# ప్రజావాణికి 30 దరఖాస్తుల స్వీకరణ.

ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం,కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి17( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చినదరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనేపరిష్కరించాలనిసంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డిఓ శ్రీనివాసరావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు కోల్పోతున్న మాదిగ నిరుద్యోగులు వర్గీకరణ చట్టం లేదు కాబట్టి ఉద్యోగ నియమాకాలు నిలిపేయాలి,.

మార్చి-17-2025,పెనుబల్లి మండలం, ప్రజా గొంతుకు ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



వర్గీకరణ చట్టం చేసిన తర్వాతే నోటిఫికేషన్స్ నియామకాలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్,,, 7 వ రోజు దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన కొలికపోగువెంకటేశ్వరరావు మాదిగ గారు, -దీక్షకు సంఘీభావం తెలిపిన-బిఆర్ఎస్ పార్టీ పెనుబల్లి మండల కమిటీ-పద్మశ్రీ మంద కృష్ణమాదిగ గారిఆదేశాల మేరకు వంగా ముత్యాలు బంజర గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే దీక్షలను ఉద్దేశించి ఎం ఎస్ పి సీనియర్ జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు మాదిగ గారు మాట్లాడుతూ,,,భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు 2024 ఆగస్టు ఒకటో తారీఖున రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణను అమలు చేయవచ్చు అని తీర్పుని ఇవ్వడం జరిగింది,ఆ యొక్క తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే వర్గీకరణ అమలు చేస్తుందని,వర్గీకరణ అమలు అయ్యేంతవరకు ఎలాంటి ఉద్యోగం నోటిఫికేషన్స్ జారీ చేయమని,ఉద్యోగ నియామకాలు చేపట్టబోమని, అవసరమైతే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారానైనా చట్టం తెచ్చి వర్గీకరణ అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు హామీ ఇవ్వడం జరిగినది,,, ఇచ్చిన హామీలను మరిచిపోయి మాదిగ నిరుద్యోగులకు,విద్యార్థులకు, వారికి దక్కాల్సిన ఉద్యోగాలు వారికి దక్కకుండా ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసి నియామకాలు చేపడుతూ మాదిగలను మోసం చేశారు, తక్షణమే వాటిని ఉప సంహరించుకొని షమీం అక్తర్ గారి రిపోర్ట్ లోపాన్ని సరిచేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి 123 లు గా కాకుండా %ాదీజణ% లు గా వర్గీకరించి,వర్గీకరణ చట్టం చేసిన తర్వాతే వీటిని అమలు చేయాలని,మంత్రివర్గంలో మాదిగలకు స్థానం కల్పించాలని, లేనిపక్షంలో రాబోవు రోజుల్లో మాదిగల ఆగ్రహానికి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా నష్టపోవాల్సి వస్తుంది అని హెచ్చరిక జారీ చేశారు,,,ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఖమ్మం జిల్లా నాయకులు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు మాదిగ,కోట ప్రసాద్ మాదిగ,,,ఎమ్మార్పీఎస్ మండల నాయకులుకొలికపోగు ప్రభు మాదిగ, మరకాల మధు మాదిగ, మరకాల వెంకటేశ్వరరావు మాదిగ,కంచర్ల పవన్ కుమార్ మాదిగ, యంగల సురేష్ మాదిగ, మాగంటి శ్రీనివాస్ మాదిగ, మంచాల బ్రహ్మం మాదిగ,తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు,.

# సనాతన ధర్మ కమిటీ ఆధ్వర్యంలోఆలయ శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చర్ల మండల సనాతన ధర్మ కమిటీ ఆధ్వర్యంలో వద్దిపేట గ్రామంలో అత్యద్భుతంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తుల సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం ఆగమ శాస్త్ర ప్రకారం గా వేద మంత్ర ఉచ్చారణ నడుమ అతి వైభవంగా వేద పండితులు ఉప్పులూరి కార్తీక శర్మ చే జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల మండల సనాతన ధర్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# తరిగొప్పుల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:

జిల్లాలోని తరిగొప్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ ఆధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొని తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిగా మడికొండ వంశీకృష్ణ,మండల విద్యాశాఖాధికారిగా నేనావత్ ప్రశాంత్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా నేలకంటి కీర్తన,ఫిజికల్ డైరెక్టర్లుగా భూక్యా కర్ణాకర్,గంజి రాజశేఖర్ వ్యవహరించారు.నేటి విద్యార్థి ఉపాధ్యాయులలో ప్రథమ బహుమతి ఆలేటి అఖిల్ తేజ,ద్వితీయబహుమతి ఖాత విన్సిత,తృతీయ బహుమతి భూక్యా చరణ్,కన్సోలేషన్ బహుమతులు కలకుంట్ల కార్తీక్ నిలిచారు గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఆరు నుండి మొదలుకొని 9వ తరగతి వరకు అన్ని విషయాల వారీగా విద్యార్థులు 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది.అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలుగా వ్యవహరించిన కీర్తన అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి వారి బాధ్యతలను చాలా చక్కగా సక్రమంగా విధులను నిర్వర్తించడం జరిగిందన్నారు.అదేవిధంగా, రాబోయే రోజుల్లో విద్యార్థులందరూ పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి మీరు అనుకున్నటువంటి కలలను సాకారం చేసుకోవాలని,విద్యార్థులు మీరు నీతిగా,నిజాయితీగా,సత్ప్రవర్తన కలిగి,పట్టుదలతో సన్మార్గంలో పయనించి,చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని,ఉన్నత చదువులు చదివి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని,బాలల భవిష్యత్తులోనే దేశ భవితవ్యం ఆధారపడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలెపు విజయ,గాదె జోసెఫ్ బేబి, మహమ్మద్ యూసుఫ్ పాషా, తాటిపెల్లి పద్మ,ఆవుల అమర్నాథ్, గూడ నాగరాణి,నాగవెల్లి అనిత, అజహర్ సుల్తానా,తెజావత్ శ్రీనివాస్,పుప్పాల సుమలత,యం.రవి,పాకాల కుమారస్వామి,గోపగాని సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# .గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించండి.

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఐ ఎఫ్ టి యు కార్మిక సంఘాల నాయకులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 17( ప్రజా గొంతుక):






గద్వాల జిల్లా కేంద్రంలో పాత కలెక్టర్ ఆఫీస్ నుండి కలెక్టర్ వరకు ర్యాలీ ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు. జులకల్ మధు, జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్. మాట్లాడుతూ..గద్వాల్ జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్ లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్లోమిగిలిపోయి, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9500 రూపాయలు అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారు. కాయ కష్టం చేసే కష్టజీవులైన గ్రామపంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో జమ చేస్తామని చెప్పినా, మూడు నెలలు గడచిన రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో కూడా నెల జీతాలు పడలేదు రోజుపనిచేసేశ్రవజీవులకు కడుపునిండా తిండి ఉండాలి కనీస అవసరాలు తీరాలంటే పైసలుఅవసరం. పని చేస్తూ చేయించుకున్న ప్రభుత్వాం జీతాలు ఇవ్వకపోతే శ్రామిక వర్గం కష్టాలను తీర్చే వారే లేరని అర్థమవుతుంది ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చెవిటి వాని ముందు శంఖం వుదిన చందంగా ఉందన్నారు.కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చెక్కులు రాసిచ్చిన నెలలో తరబడి ఎస్ టి ఓ ఆఫీసులో రాకపోవడం ఈ కుబేర్ అకౌంట్లో వేసిన అది ఇప్పటికి ఓపెన్ కాదు.ఈ కుబేరుడు అకౌంట్లో ఉన్న చెక్కుల్ని వెంటనే ఓకే చేసి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.నెలల తరబడి జీతాలు లేని కార్మికుల బతుకులు ఎలా ఉంటాయో ఉన్నంత అధికారులకు రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వాది నేతలకు అర్థం కాకపోవడం శోచనీయం ఒకపక్క కోట్లాది రూపాయలు అభివృద్ధి పనుల కోసం, పెట్టుబడిదారుల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాయకష్టం చేసే చిన్న ఉద్యోగులపై కనికరం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికుల కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం అని కార్మికులు అన్నారు.ఈ కార్యక్రమంలోసిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసీ, పార్టీ జిల్లా నాయకులు, బీరెల్లి దానయ్య, ఆంజనేయులు గౌడ్, వెంకటేష్, గంజిపేట కోళ్ల అంజి, పచ్చర్ల తిమ్మప్ప, మల్లెం దొడ్డి రాముడు, కొండాపురం నరసింహులు, నాగర్ దొడ్డి తిమ్మన్న,బజరమ్మ, సుజాత, సువర్ణ రంగమ్మ, తాయమ్మ, సరోజమ్మ, సువర్ణమ్మ, యశోద, మాణిక్యమ్మ, మదిలేటి ,భాస్కర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న,

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం . బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ బుచ్చన్న విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ యాజమాన్యం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బి టిపిఎస్ ఇంజనీర్ బిచ్చన్న పేర్కొన్నారు కార్మికులు కూడా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అధిక విద్యుత్ కి కృషి చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 వార్షికోత్సవం సందర్భంగా ఆ యూనియన్ రీజనల్ అధ్యక్షుడు వి ప్రసాద్ అధ్యక్షతన బి టి పి ఎస్ లో సోమవారం సమావేశం జరిగింది ఈ సమావేశానికి చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ప్రసంగించారు కార్మికులు క్రమశిక్షణ అంకితభావంతో పనిచేస్తూ కర్మాగారానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు 1998 సంవత్సరంలో కాంట్రాక్ట్ కార్మికులను పర్మెంటు చేయడం వెనక %ంజూవబ% 1935 కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ ప్రధాన కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఎం మనోహర్. %ంన% రఫీ పి అనిల్ కుమార్ స్టేట్ కమిటీ సభ్యులు %ఋ% వెంకటేశ్వర్లు, జార్జ్, నాయకులు పుల్లారావు జి రవి కుమార్ వీరబాబు వింజమూరు మురళి. చిక్కా వెంకటరమణ ఆర్ రవిచంద్ర మహిళా నాయకురాలు జానీ బేగం ఈశ్వరి సునీత తదితరులు పాల్గొన్నారు.



# ఐజ అంబేద్కర్ విగ్రహా పున ప్రతిష్టకు...

సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ కుమార్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 17( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బి. యం. సంతోష్ ఐజ మండలకేంద్రంలోనిభారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పున:ప్రతిష్టించుట కొరకుఅనుమతి కొరకు అడుగగా దానికి వారు మీరు అక్కడేనూతనవిగ్రహాన్నిప్రతిష్టించుకోవచ్చని విగ్రహానికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయము అందించలేమని మీకు మీరు స్వచ్ఛందంగావిగ్రహాన్నిప్రతిష్టించుకో వాలని సూచించారు. మేము ఇచ్చిన దరఖాస్తు ఐజ కమిషనర్ కి రెఫర్ చేస్తూ సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐజ అఖిల పక్ష కమిటీ నాయకులు నాగర దొడ్డి వెంకట రాములు, దండోరా ఆంజనేయులు , కుర్వ పల్లయ్య , హనుమంతు , మాచర్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల టి యు జేఏసీ ఇన్చార్జిగా. గాజుల శ్రీనివాస్ గౌడ్ నియామకం

హైదరాబాద్ మార్చి 17 చిక్కడపల్లి ప్రజా గొంతుక డెస్క్

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ టి యు జేఏసీ జగిత్యాల ఇన్చార్జిగా టీయూజేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గాజుల శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ ఆదివారం హైదరాబాదులోని చిక్కడపల్లి లో టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రామ్ రెడ్డి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళాకారుల సంఘం అధ్యక్షులు ఏ యాదగిరి . డోలకు.యాదగిరి. రాష్ట్ర నాయకురాలు.లక్ష్మీకాంతమ్మ. ఈదుల లక్ష్మణ్. అరుణ హేమలత చంద్రకళ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు



# సామాన్యులు మోసపోకముందే ప్రభుత్వ భూములను కాపాడండి

-ప్రజావాణిలో సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ పిర్యాదు ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి లో సోమవారం సిపిఐ నియోజకవర్గ బృందం కలెక్టర్ గౌతమ్ పోట్రు ను కలిసి గాజులరామారం,కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ లలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల గురించి వివరించి గత ప్రభుత్వ హాయంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా అయిందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడుతానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర అయినప్పటికీ గాజులరామారంలో జరిగిన కబ్జాల పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల తిరిగి సర్వేనెంబర్ 307, 326 342, 329 లలో భూకబ్జాలు మొదలయ్యాయని వీటి వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని దీనికి కారణం రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ కబ్జాలు నేటికీ కొనసాగుతున్నాయని, కబ్జాలను అరికట్టాలంటే ముందుగా కబ్జాదారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడడానికి చుట్టు ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఒకవేళ కబ్జాలను అరికట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వాళ్లకు భూమి ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు మేం పేద ప్రజలను డబ్బు లేని వారిని సమీకరించి కలెక్టర్ కు వారి వివరాలను ఇస్తామని వాళ్లకైనా ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అదేవిధంగా పేద ప్రజలు కూడా సంతోషపడతారని కావున దీనిపైన ఏదో ఒక రకమైనటువంటి చర్యలు కచ్చితంగా తీసుకోవాలని వారు కలెక్టర్ ని డిమాండ్ చెసారు.ప్రభుత్వ భూములను కాపాడేంతవరకు సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కచ్చితంగా ఆ ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని అవి కచ్చితంగా ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయని అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు ఇచ్చి స్థలాలు తీసుకొని మోసపోవద్దని తెలియజేశారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సూపర్ బజార్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 17 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ జీఎం పర్సనల్ ఐ ఆర్, పీఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు సింగరేణి సూపర్ బజారుపై సమీక్ష సమావేశం నిర్వహించినారు.ఈ సమావేశంలో సింగరేణి సూపర్ బజారును అభివృద్ధి పథంలో నడిపించడానికి తగిన చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు.అందులో భాగంగా డిజిటల్ పేమెంట్స్ పెంచడం అలాగే అందుబాటులో అన్ని రకాలైన ప్రొవిజన్స్ అందుబాటులో ఉంచడం దీంతో పాటుగా ఉద్యోగులకు అవసరమైన అన్ని వస్తువులు అందుబాటులో ఉంచుతూ సేల్స్ పెంచాల్సిందిగా తగిన సూచనలు చేశారు.సింగరేణి సూపర్ బజార్ వారికి అన్ని విధాలుగా అవసరమైన సహాయ సహకారాలు యాజమాన్యం తరపున అందించబడుతుందని వారికి తెలియజేశారు.ఈ సమావేశంలో ఎండి సూపర్ బజార్ శ్రీ విలాస్ శ్రీనివాస్ అలాగే కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ శ్రీ సిహెచ్ అశోక్ అలాగే గోదావరిఖని మరియు శ్రీరాంపూర్ డివిజనల్ మేనేజర్స్ చక్రవర్తి మరియు పి రాజు, మేనేజర్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ప్రసాద్ ఈ సమావేశంలో పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ డివిజన్ గురించి తెలియపరిచినారు.

# ఏస్.టీ.కమిషన్ హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం

ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్ సురేష్ నాయక్

ప్రజా గొంతుక/వరంగల్ ప్రతినిధి(నవీన్):



జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా(ఏఐటియుసి అనుబంధం)ఆదేశా అనుసరం మేరకు అందుబాటులో ఉన్నా జాతీయ ఏస్.టీ.కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్.సురేష్ నాయక్ 510 జీ. ఒ.లో మిస్ అయిన ఎన్ హెచ్ ఎం ప్రతి ఉద్యోగులు పై చర్చించడం జరిగింది.మరియు వివిధ రాష్ట్రాల రెగులర్ చేసిన విధంగా తెలంగాణ లో కూడా రెగులర్ చేయాలని(లేదా)సుప్రీమ్ కోర్ట్ ఆదేశం మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.ఏస్.టీ.కమిషన్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ...వారు సానుకూలంగా స్పందించి సెంట్రల్ గవర్నమెంట్ కి మెయిల్ ద్వారా తెలిచేస్త అనీ హామీ ఇచ్చారు..

# పర్యావరణం పదిలం-పదిలం

ప్రజా గొంతుక న్యూస్ 17 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) ఈ మార్చి నెలలోనే ఎండలు దంచి కొడుతున్నాయి. వేసవి తన ప్రతాపాన్ని క్రమంగా చూపిస్తోంది. పలుచోట్ల ముఖ్యంగా పారిశ్రామిక, కోల్బెల్ట్ ప్రాంతాలలో హెచ్చు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రాబోవు ఏప్రిల్ మే (రోహిణి కార్తె) లో వేసవి తీవ్రత ఎలా ఉంటుందోననే గుబులు పుడుతుంది. ఈసారి వేసవి తీవ్రత మరింతగానే ఉండనున్నట్లు పర్యావరణవేత్తలు, వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేసవి తీవ్రత క్రమంగా పెరగడానికి స్వయంకృత పనులే. పర్యావరణ సమతుల్యత పట్ల అవగాహన లేకుండా ప్రవర్తించడం వలన గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో క్రమంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పర్యావరణ సమతుల్యత లేమి, మితిమీరిన కార్బన్ ఉద్గారాల వినియోగం, చెట్లను నరకడం, వాటిని సంరక్షించలేక పోవడమే ఇందుకు ప్రధాన కారణాలు. నగరీకరణత కాంక్రీట్ జంగల్గా మారుతుండడంతో అసలు జంగల్ కనుమరుగుతున్నాయి. ఫలితంగా ఈ వేసవి తీవ్రత హెచ్చరిల్లుతోంది. పర్యావరణం, పుడమి గూర్చి ఏమాత్రం పట్టించుకోకుండా స్వార్థపూరిత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడంతో ఈ పరిస్థితి దాపురిస్తోంది. కార్బన్ ఉద్గారాల వినియోగం రోజురోజుకీ క్రమంగా పెరిగిపోవడంతో వాతావరణం వేడెక్కుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే, మంచు ప్రాంతాల్లో, ధ్రువ ప్రాంతాల్లోని మంచు కరిగి సముద్రపు నీటి మట్టాలు పెరగడంతో అనేక రీతుల్లో ఇబ్బందులకు గురికావల్సి వస్తుంది. చెట్లను విరివిగా నాటడం సంరక్షించడం అనేవి తక్షణ కర్తవ్యాలు. లేనిచో పర్యావరణ ప్రతికూల పరిస్థితులను, అతివృష్టి, అనావృష్టిలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ వేసవి తీవ్రత మరింత ఉండనున్నదనే పరికల్పన మేరకు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. "ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్"! అందరూ తమ తమ ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహిస్తూ కొన్ని సాధారణ సూచనలు గూర్చి తెలుసుకుంటూ ఆచరిస్తే శ్రేయస్కరం. చిన్నారులను, వృద్ధులను ఎండలో తిరగనీయక నీడ పట్టునే ఉంచాలి. బయటకు వెళ్తే కళ్ళకు చలువ అద్దాలు, టోపీ ధరించాలి. ముదురు రంగులతో, మందంగా ఉండే దుస్తులకన్నా తెల్లని లేత రంగుల్లో పల్చని కాటన్ వస్త్రాలు సౌకర్యంగా ఉంటాయి. చెమట రూపంలో శరీరంలోని నీటిని కోల్పోతుంటాం. కాబట్టి తరచూ మంచినీటిని ఎక్కువ మోతాదులో స్వీకరించాలి. కృత్రిమంగా లభించే రకరకాల పానీయాల కంటే సహజంగా లభించే కొబ్బరి బొండం, నిమ్మరసం, మజ్జిగ లాంటివి సేవించడం ఉత్తమం. ప్రయాణాలను పగటి వేళలో కాకుండా ఉదయపు వేళల్లో, సాయంత్రం తర్వాత చేస్తే మంచిది.పగలే ప్రయాణాలు చేయవలసి వస్తే, తరచూ మంచినీరు తాగుతూ ఉల్లిపాయ వాసన చూస్తే వడదెబ్బ నుండి తప్పించుకోవచ్చు. రోజుకు రెండుసార్లు స్నానం చేయడం వలన పరిశుభ్రతను పాటించడంతోపాటు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించుకోవచ్చు. షాపింగ్ ఇతరత్రా పనులను సాధ్యమయ్యే రీతుల్లో, నీడలో, ఉదయపు వేళ, సాయంత్రపు వేళల్లో నిర్వహిస్తే మంచిది. మాంసాహారం, మసాలాలు, ఫ్రై లాంటి ఆహార పదార్థాల కంటే తాజా కూరగాయలు, ఆకుకూరలను స్వీకరించడం మంచిది. పగటి ప్రయాణాల కంటే రాత్రి ప్రయాణాలే మంచిది. ఎండలో బయట తిరిగి వచ్చిన వెంటనే చల్లని నీరు త్రాగకుండా కాస్త నిమ్మళించి సేద దీరిన తర్వాత త్రాగడం మంచిది. ఎండలో, నడిచే సమయంలో, పనిచేసే క్రమంలో తలపై గుడ్డ/టోపీ ధరించడం మంచిది. ఎండ తీవ్రతకు తలనొప్పి, తల తిరగడం, జ్వరం వంటివి గమనిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి. ఉదయపు ఉపాహారంగా పెరుగన్నం-ఉల్లిగడ్డతో సేవిస్తే ఉపయుక్తంగా ఉంటుంది. ఇవన్నీ ముందస్తు జాగ్రత్తలు మరియు ఉపయోగకర సూచనలు మాత్రమే. కానీ ముఖ్యంగా ప్రతివారు పర్యావరణ పరిరక్షణ గూర్చి ఆలోచిస్తూ దానిని సంరక్షించడానికి ప్రతి ఒక్కరు సాధ్యమయ్యే రీతుల్లో నిజాయితీగా కృషి చేయాలి. సృష్టి పరిరక్షణకై నడుం బిగించాలి. చెట్లను విరివిగా నాటుతూ సంరక్షించాలి. అప్పుడే భావితరాలకు మనుగడ. లేనిచో వాతావరణంలో గడబిడ. అందుకే పర్యావరణం పదిలం-పదిలం యం.పి.దయాల్ సాధారణ పర్యావరణ మిత్రుడు కొత్తగూడెం



## వేములగ్రామబస్టాప్,దగ్గరబస్సునుఆపాలని,మాజీ ఎమ్మెల్యేసంపత్,కు వినతిపత్రంఅందజేసిన

కాంగ్రెస్,పార్టీనాయకులురాజశేఖర్ యాదవ్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లాఎర్రవల్లి,మండలంవేములగ్రామ బస్టాండులో ఆర్టీసీబస్సులనునిలవాలనికోరుతూ, ఎఐసిసి కార్యదర్శి, మహారాష్ట్ర కాంగ్రెస్పార్టీఇన్చార్జ్,అలంపూర్,మాజీఎమ్మెల్యేఎస్ఏసంపత్,కుమార్,కువేములగ్రామకాంగ్రెస్పార్టీనాయకులురాజశేఖర్,యాదవ్,వినతిపత్రంఅందజేశారు.ఈ,సందర్భంగారాజశేఖర్,యాదవ్, వారిమిత్రబృందం మాట్లాడుతూ బట్లదిన్నె,షాబాద్,ఉదండాపూర్,బుడ్డారెడ్డిపల్లె ,వేములగ్రామాలకు బస్టాండ్అయినవేములబస్టాండ్,దగ్గరఆర్టీసీబస్సులునిలిపినట్లయితేప్రయాణికులకుసౌకర్యంగా ఉంటుందనిఆయనమాజీఎమ్మెల్యేసంపత్,కువివరించారు.ఈసందర్భంగామాజీఎమ్మెల్యేతో నాయకులుపలుఅంశాలపైమాట్లాడారు.వేములబస్,స్టాప్,దగ్గరఆర్టిసిబస్సునిలపాలనిగతంలో అనేకసార్లువినతిపత్రాలుఅందజేసినసంబంధితఆర్టీసీడ్రైవర్లునిలపడడంలేదనివారు పేర్కొన్నారు.దీంతోచాగాపురం,వేముల,బట్లదిన్నె షాబాద్,ఉదండపూర్,గ్రామస్తులు ప్రయాణాల్లో కూడాఅనేకఇబ్బందులుపడుతున్నారనిమాజీఎమ్మెల్యేకువారువివరించారు.అనంతరంమాజీఎవెమ్మెల్యేసంపత్కుమార్ వారితో మాట్లాడుతూ తానురవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. వేముల గ్రామ బస్టాప్,దగ్గరఆర్టిసిబస్సులు నిలిపేలాచర్యలు తీసుకుంటానని వారికి భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

# సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఆశా వర్కర్లకు 18000 వేతనంపై అసెంబ్లీలో ప్రకటన చేయాలి సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల ధర్నా ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 19న ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో 18 వేల వేతనం అమలుపై ప్రకటన చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది.ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చర్ల మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల మండల నాయకులు పామారు బాలాజీ. రైతు సంఘం మండల కార్యదర్శి మచ్చ రామారావు.ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబిత మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 18 వేల రూపాయలు వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు మూడు సంవత్సరాల లెప్రసీ సర్వే బకాయి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాటిటీ చట్టాన్ని అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అర్హత కలిగిన ఆశ వర్కర్లను ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశావర్కర్స్ పాల్గొన్నారు.



# వెన్నెలకు చికిత్స చేసిన సికేఎం వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-బాధితురాలి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి -నగరంలోని సికేఎం ప్రసూతి ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా వైద్య సేవలు

ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):



వరంగల్ నగరంలోని సికేఎం ప్రసూతి హాస్పిటల్ లో ఈర్ల వెన్నెలకు వైద్యం చేసిన సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఈర్ల వెన్నెలను నలిగంటి రత్నమాల పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ....గ్రేటర్ వరంగల్ ఏనుమాముల,14వ డివిజన్,ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఈర్ల వెన్నెల ఈనెల 11న కాన్పు కోసం నగరంలోని సికేఎం ప్రసూతి ఆసుపత్రిలో చేరగా మగ బిడ్డకు జన్మనిచ్చిందన్నారు. ఈ క్రమంలో వైద్యులు చిన్న ఆపరేషన్ చేసి కుట్లు వేసే సమయంలో శరీరం లోపల ప్యాడ్ ఉంచి ఇంటికి పంపించారని అన్నారు.ఈ క్రమంలో వెన్నెలకు తీవ్రంగా బ్లీడింగ్ కావడంతో పాటు యూరిన్,మోషన్ పూర్తిగా ఆగిపోయింది.దీంతో వెన్నెల తీవ్ర ఇబ్బంది పడి ప్రాణాపాయ స్థితికి వెళ్లిందన్నారు.దీంతో కుటుంబ సభ్యులు ఆమెను హనుమకొండ లోని శ్రీ లలిత హాస్పిటల్ లో చేర్పించి చికిత్స చేయిస్తున్నారని అన్నారు.అక్కడి వైద్యలతో మాట్లాడగా వెన్నెలకు 6 శాతం ఉండవలసిన ఇన్ఫెక్షన్ 66 శాతం ఇన్ఫెక్షన్ పెరిగిందని తెలిపినట్లు ఆమె అన్నారు.అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన ఈర్ల వెన్నెలకు నిర్లక్ష్యంగా శాస్త్ర చికిత్స చేసిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు.ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు.



# రేవంతన్న వరంగల్ పై మీకున్న అభిమానానికి గర్వపడుతున్నాం

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్  ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):

ఓరుగల్లు దాశరధి కాళోజి జయశంకర్ బమ్మెర పోతన జన్మించిన నెల అని తెలంగాణ ఉద్యమంలో వరంగల్ పాత్ర కీలకమని అందుకే వరంగల్ అంటే నాకు ఎంతో అభిమానం అన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ తెలిపారు.రేవంతన్న వరంగల్ పై మీకున్న అభిమానానికి గర్వపడుతున్నామని అన్నారు.వరంగల్ జిల్లా ప్రజల ఆశీస్సులు మీకు ఎల్లవేళలా నిండుగా ఉంటాయని ఆకాంక్షించారు.మళ్లీ మీరే తెలంగాణ రాష్ట్రానికి రెండవసారి ముఖ్యమంత్రిగా కొనసాగాలని మా వరంగల్ జిల్లా ప్రజల ఆరాధ్య దైవం భద్రకాళి అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు వరంగల్ జిల్లాపై మీకున్న ప్రేమ అభిమానం ఇలానే ఉండాలని మీ నాయకత్వంలో వరంగల్ జిల్లా రోల్ మోడల్ గా నిలవాలని కోరుకుంటున్నట్లు వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్  పేర్కొన్నారు.



# శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో

పుల్లూరు బండ త్రికుటేశ్వరాలయంలో కోటి తలంబ్రాల దీక్ష
రామకోటి రామరాజు కృషికి ఘన సన్మానం

భద్రాచల దేవస్థాన సీతారాముల కల్యానానికి గోటి తలంబ్రాలు అందించాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ శ్రీకారం చుట్టింది. గత 26సంవత్సరాల ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమం ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గారు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నాడు సిద్దిపేట మండలం పుల్లూరు బండ త్రికుటేశ్వర దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో 100మందికీ పైగా భక్తులు పాల్గొని 3గంటలపాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు గారికి అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచల వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు ఆలయ నిర్వాహకులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బాలకిషన్, భక్తులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి దళితులు అంటే చిన్న చూపే

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్  ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):

తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తానని చెప్పిన కేసీఆర్,దళితుడిని ముఖ్యమంత్రి చేయకుండా వారినే తొలుత  మోసం చేశారని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ అన్నారు.ఆనాటి స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య ని డిప్యూటీ సీఎంగా  చేసి,కొద్ది రోజులలోనే ఆయన మీద ఏదో ఆరోపణలు వచ్చాయని తొలగించారు.ఇంతవరకు ఆ ఆరోపణల గురించి దళితులకు సమాధానమే చెప్పలేదు.ప్రభుత్వానికి నాయకుడు ముఖ్యమంత్రి అయితే,సభకు అధిపతి స్పీకర్ అవుతారు.అటువంటి స్పీకర్ ని ఏక వచనంతో సంబోధించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేస్తే బిఆర్ఎస్ గగ్గోలు పెడుతుంది,ఆందోళనలు నిరసనలు చేస్తుంది.ఇది విడ్డూరంగా ఉందన్నారు.స్పీకర్ పట్ల అమర్యాదగా,అగౌరవంగా మాట్లాడిన జగదీశ్ రెడ్డి ని మందలించాల్సింది పోయి కేటీఆర్ ఆయనకు వత్తాసు  చేయడం మంచిది కాదన్నారు.







# సాసనులు గ్రామంలో ఎద్దులను ఎత్తుకెల్లిన దొంగలు...

కోదండపురం పోలీస్ స్టేషన్,లోఫిర్యాదుచేసిన బాధితులు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల

జోగులాంబగద్వాలజిల్లా ఎర్రవల్లి మండలం లోనిసాసనూలుగ్రామంలోఇద్దరుఅన్నదమ్ముల ఎద్దులదొంగతనంజరిగింది. బోయమద్దిలేటితండ్రి ఈదన్న, మరొకరుబోయ లక్ష్మీనాయుడు తండ్రి తలారిఈదన్నకుసంబంధించినఒక్కొక్కఎద్దులనుగుర్తుతెలియనివ్యక్తులుదొంగలించారనిబాధితులు ఈదన్న, లక్ష్మీ నాయుడు వాపోయారు. రాత్రి 9:30 నిమిషాలకు ఇద్దరుఅన్నదమ్ములుఎద్దులకు మేతవేసిఇంటికి తిరిగి వచ్చారు.మళ్లీ తెల్లవారుజామున 4బీ00 గంటలకు ఎద్దుల దగ్గరికి వెళ్లి చూడగా చెరొక్కరి ఎద్దులు లేవని వారు మీడియాకుతెలియజేశారు.విషయాన్నిగ్రామస్తులకు తెలియజేయగా అప్పుడు గ్రామస్తులు అందరూ వెళ్లి చూశారు వెంటనే కోదండాపూర్ పిఎస్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదుచేయడంజరిగింది. వెంటనే స్పందించిన పోలీస్,అధికారులువిచారణజరుపుతున్నారుకాగాఒక్కోఎద్దుధరరూ70,000విలువఉంటుందని ఈదన్న,లక్ష్మీనాయుడు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి.

సైకాలజిస్ట్ పోగు అశోక్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 17 :



ఈనెల 21 నుండి రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను రాయబోతున్నారు. ఈ సమయంలో విద్యార్థులలో తెలియని భయం, ఒత్తిడి ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి విద్యార్థులు పరీక్షలు అంటే ఎలాంటి భయం లేకుండా, ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పోగు అశోక్ విద్యార్థులకు సూచిస్తున్నారు. నేను బాగా చదవగలను, నేను పరీక్షలను బాగా రాయగలను, నాకు మంచి ఫలితాలు వస్తాయి, అనే ఆశావాహ దృక్పథంతో, మీ మీద మీకు నమ్మకం కలిగి ఉండాలని, మీ మీద మీకు విశ్వాసం ఉండాలని, మహోన్నత విశ్వాసాల నుండి మహత్తర విజయాలు సాధించబడతాయి అని, ఆత్మవిశ్వాసం మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందని, ప్రతి సబ్జెక్టును ప్రణాళిక ప్రకారం ఇష్టపడి చదవాలి, ఆసక్తితో చదవడం వల్ల అద్భుత ఫలితాలు వస్తాయి. ఆసక్తి ఉంటే ఏ శక్తి మిమ్మల్ని ఆపలేదు అని చెబుతున్నారు. విద్యార్థులు ఈ సమయంలో మనసులో ఎలాంటి నెగటివ్ ఆలోచనలు దరిచేరనీయకుండా, తాము గతంలో సాధించిన విజయాలు, సందర్భాలను గుర్తుకు చేసుకుంటూ ఉండాలి. దీనివలన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరిగి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయగలుగుతారు. పట్టుకుంటే పాదరసంలా జారిపోయే సమయం అత్యంత విలువైనదిగా గ్రహించి బంగారంలో ఉన్న ప్రతి చిన్న కణానికి ఎంతటి విలువ ఉందో ఇప్పుడు మీ ముందున్న ప్రతిక్షణం అంతే విలువైనదిగా భావించి, సమయపాలన పాటించి పరీక్షలకు సిద్ధం కావాలి. ఈ సమయంలో విద్యార్థులు మీ యొక్క సమయాన్ని వృధా చేసే సెల్ ఫోన్లు టీవీలు చాటింగ్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి విద్యార్థులకు సైకాలజిస్ట్ పోగు అశోక్ తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుడికుటుంబానికి పెద్దపల్లి ఎమ్మెల్యే పరామర్శ.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 17 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తడక ఈశ్వర్ తన కుటుంబ సభ్యులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించారు. ఈనెల ఏడవ తేదీన ఈశ్వర్ తల్లి అయిన తడుక మల్లక్క అనారోగ్య కారణాల వల్ల మరణించారు. సమాచారం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సోమవారం ఈశ్వర్ నివాసానికి వచ్చి తన సోదరులు తడక శంకరయ్య, తడక ఇంద్రసేన, తడక ఈశ్వర్, వారి బావ పెద్దపల్లి ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ను పరామర్శించారు.



# ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అందుకున్న గొట్టిముక్కల నరేష్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: హాలియా :మార్చి 17

హలియా మున్సిపాలిటీ చెందిన గొట్టిముక్కల నరేష్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అందుకున్నారు.ఆదివారం నల్గొండ నీ  లీఫ్ హోటల్ లో జరిగిన ముగింపు శిక్షణ  కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ఆదేశాలతో ఈ అవార్డును ప్రముఖ రచయిత బెల్లి యాదయ్య మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, రీజినల్ సెక్రటరీ కోట్ల సాయి కిరణ్ చేతుల మీదుగా పంపిణీ అవార్డు ప్రదానం చేశారు. నెల రోజులు శిక్షణలో మోటివేషనల్ స్పీకర్ గా ఎలా మాట్లాడాలి ఎలా ఉండాలి అనేటటువంటి మెలకువలు నైపుణ్యపు శిక్షణ తరగతులు నిర్వహించారు అనంతరం .ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతు  నేటి సమాజానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న బాధ్యతతో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ లో బాధ్యతలు తీసుకొని సమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా పనిజేస్తా అన్నారు. తనలాగే ఇంకా ఎంతోమంది ట్రైనర్లుగా తయారయ్యి సమాజంలో మార్పుని తీసుకురావాలని కోరారు. ఇంటికి ఒక ట్రైనర్ ఊరికి ఒక స్పీకర్ అనే నినాదంతో ఈ కార్యక్రమం ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు  ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మెంటర్లు, స్పీకర్స్ ట్రైనర్స్ వీరెల్లి శ్రీలత,హర్షిత, అంజిరెడ్డి, పృధ్వి, రవి, పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభకాంక్షలు తెలిపిన:ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):

వర్దన్నపేట మండల కేంద్రములోనీ,ఉప్పరపెల్లి %ల% రోడ్డు శ్రీ లక్ష్మి గార్డెన్ పంక్షన్ హల్ నందు కట్రియాల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాంపెల్లి రవీందర్ – రమ కుమారుడు చి: నాంపెల్లి అవినాష్-అన్విత వివాహ మహోత్సావ కార్యక్రమానికి వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ వివాహ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,మైనార్టీ మండల అధ్యక్షుడు%ద%మాజీ ఉపసర్ప్ ఎండీ అక్బర్,కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య, కట్రియాల టెంపుల్ చైర్మన్ కట్ట వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందికా ఏళ్ళాస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మూనిగాల సృజన్,దొమ్మటి ఏళ్లగౌడ్ లు పాల్గొన్నారు.



# ప్రమాదాలకు అడ్డగా మారిన తుమ్మలూరు రోడ్

రోడ్డు హైట్ పెంచడంతో ప్రమాదాలు రోడ్డు కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం – రోడ్డు ప్రమాదంలో యువకుడు బలి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):








రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామం నుండి తుమ్మలూరు గేట్ వరకు ఏదురేదురుగా వస్తున్న రొండు ద్విచక్ర వాహనాలు ఢీకొని యువకుడు మృతి.నిన్న రాత్రి 7.00 గంటలకు తుమ్మలూరు గేట్ నుండి తుమ్మలూరు గ్రామానికి వచ్చే దారిలో ఈ ప్రమాదం చోటు చేసుకొంది.గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన శివ కుమార్ పల్సర్ బైక్ పైన మహేశ్వరం నుండి తన గ్రామం గుమ్మడవెల్లి వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ ని ఢీకొని ప్రమాదానికి గురయ్యాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయాపడ్డ గుమ్మడవెల్లికి చెందిన ఉండేల. శివకుమార్ (చింటు) హైదరాబాద్ లోని నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించటం జరిగింది.శివకుమార్ తండ్రి కిష్టయ్య, వృత్తి: డ్రైవింగ్..వయస్సు: 23 సంవత్సరాలు..గ్రామం: గుమ్మడవెల్లిమరో బైక్ పైన పయనిస్తున్న మహేశ్వరం గ్రామానికి చెందిన మరో ఇద్దరికి రెవెల్లే.యాదగిరి రాయుడు మరియు సురేష్ లకి హాస్పిటల్స్ లో చికిత్స కొనసాగుతుంది. తుమ్మలూరు రోడ్డు పనులు ప్రారంభమయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా అసంపూర్ణంగానే ఉంది.అవసరానికి మించి రోడ్డు ఎత్తుగా పెంచటం వలన అలాగే రోడ్డు ఎత్తుకి సంబంధించి ఎలాంటి ప్రమాదం హెచ్చరికలు పెట్టకుండా అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ రోడ్డు పైన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదే విషయం గురించి తుమ్మలూరు గ్రామ యువకులు సంబంధిత అధికారులని కలిసినప్పుడు రోడ్డు ఎత్తున్ని తగ్గించటం కుదరదు కానీ రోడ్డుకి ఇరువైపులా సేఫ్టీ గార్డ్స్ పెడుతామని, ప్రయాణికులు గుర్తి పట్టేలా రేడియం స్టికర్స్ వేయిస్తామని, ప్రమాదం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని చెప్పారు..రాత్రి సమయాలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. చీకటి ఎక్కువగా ఉందటం రోడ్డుని అంచనా వేయకపోవడంతో రోడ్డు పైన వెళ్తున్న చాలా మంది ప్రయాణికులు ప్రమాదాలకి గురౌతున్నారు. దీని నీవరించారానికి రోడ్డుకు ఆల్రెడీ ఉన్న లైట్స్ ని రిపేర్ చేసి అన్ని స్థంబాలకి లైట్స్ వెలిగేలా చూడాలని గతంలోనే అధికారులని కొరమని, అలాగే రోడ్డు కి ఇరు వైపులా చెట్లని నాటాలని కోరడం జరిగిందని,కానీ అధికారులు నుండి కానీ కాంట్రాక్టర్ నుండి కానీ ఎలాంటి స్పందనా లేదన్నారుఈరోజు తుమ్మలూరు గ్రామ యువత ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ లో జరిగే ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ ప్రతిభ సింగ్ మరియు డిఆర్ఓ సంగీత దృష్టికి ఈ రోడ్డు సమస్యని తీసుకెళ్లటం జరిగిందన్నారు. అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ రోడ్డు సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు.

# పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకుప్యాడ్స్, పెన్నులు, అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 17:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్యాడ్స్,పెన్స్,పూర్వ విద్యార్థులు పాఠశాలలో పదవ తర్గతి పిల్లలకు అందించడం జరిగింది.పరీక్షలు బాగా రాసీ పాఠశాలాకీ, గురువులకి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మైనారిటీ ఉప అధ్యక్షులు మొహమ్మాద్ అక్బర్,షాక్ అఫ్రోజ్,మంగళి ప్రశాంత్,మెతుకు పవన్,సోమగారి మనోహర్ గౌడ్, అఖిల్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల మండల పరిధిలోని కొయ్యలగూడెం దీప్తి పాఠశాల 2010-11 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు అశోక్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని కొంగరి వేణు కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఈ సమ్మేళనంలో పన్నాల మధుసూదన్ రెడ్డి, ఉషశ్రీ,మౌనిక,అరుణ,జ్యోతి,రజిత, మాధవరెడ్డి సుభాష్ రెడ్డి సందీప్ హరీష్ ఉపేందర్ సురేష్ శ్రీను నరసింహ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా









భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఓజిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించేంతవరకు సమ్మెను కొనసాగిస్తాం సిపిఎం మండలకార్యదర్శి రామారావు జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించే వరకు నిరవధిక సమ్మెదావిధిగా కొనసాగుతుందని సిపియం మండలకార్యదర్శిమచ్చారామారావుఅన్నారు గిరిజన ఆశ్రమ పాఠశాల లు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం చేస్తున్న సమ్మెకు మద్ధతు తెలిపిమాట్లాడారు.జీతాలు తగ్గించే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మెను ప్రారంభించారు.ఉంజుపల్లి,పెద్దవ్విడిసిలేరు సత్యనారయణపురం చర్ల బాలికలహాస్టల్ ఎదుట సమ్మెలో నిర్వహించారు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం గత 25 సంవత్సరాలుగా వర్కర్ల జీతాలు పొందుతున్నారని ఇప్పుడు అర్ధాంతరంగా జీవో నెంబర్ 64 తీసుకొచ్చి రైల్వే వర్కర్ల జీతాలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది కార్మికుల వేతనాలు ఒక పైసా తగ్గిన సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు బిల్లులు ఎస్ టి ఓ కార్యాలయంలో తిరస్కరించడం తోటి డైలీ వర్కర్లు సమ్మెబాట పట్టారు.సెక్షను ఐటిడిఎ అధికారులు జోక్యం చేసుకొని ఎస్ టి ఓ కార్యాలయంలో బిల్లులు పాస్ చేయించాలని డిమాండ్ చేశారు. తగ్గించడం చాలా అన్యాయం అని డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు జీవో 64 అమలు చేస్తే డైలీ వేజ్ వర్కర్ల జీతం 26,220 నుండి 11700 తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఎక్కడైనా ప్రభుత్వాలు జీతాలు పెంచాలి గాని జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు.ఉన్న జీతాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.జీవో 64 రద్దు చేయాలని లేదంటే పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించాలని చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉదయం నుండి జిల్లా వ్యాప్తంగా అనేక ఆశ్రమం పాఠశాలలో హాస్టల్స్ లో సమ్మె ఉధృతంగా సాగుతుంది ఈ నేపథ్యంలో అధికారులు డైలి వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులతో విడతలవారీగా చర్చలు జరుపుతున్నారు.ఎస్ టి ఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాల బిల్లు పాస్ అయితేనే సమ్మె విరమిస్తామనితెలిపారు. కార్యక్రమంలోభద్రమ్మ,.సడాలమ్మ,రాము,వెంకట్రావు పాల్గొన్నారు.

# నీటి కొరతతో పంటలు దిగుబడి పై ప్రభావం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చి 17 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం, మగ్దుంపూర్ గ్రామంలోని వరి పంటలను పరిశీలించిన ఏవో ప్రవీణ, వరి పంట కీలక దశలో ఉన్నందున నీటి ఎద్దడి ఏర్పడితే పంటలు దిగుబడి పై ప్రభావం పడుతుందన్నారు. రైతులు చిరు పొట్ట దశ నుండి గింజ గట్టి పడే దశ వరకు 3 నుంచి 5 సెంటీమీటర్ల వరకు నీటిని పెట్టాలని జాగ్రత్తలు పాటించాలన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందించిన మాణిక్ యాదవ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మార్చ్ 17,



పటేల్ గూడా కాలనీల సమస్యలపై అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ ని కలిసిన బి ఆర్ ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పటేల్ గూడ కు చెందిన పలు కాలనీలలో ఉన్న సమస్యలు డ్రైనేజీ సీసీ రోడ్లు ఎలక్ట్రిసిటీ వాటరు వీధి దీపాలు గురుంచి కమిషనర్ తో చర్చించడం జరిగింది. కనీసం ట్రాన్స్ఫార్మర్ దిమ్మె కట్టుకోవడానికి కూడా నాలుగు అడుగుల స్థలం కూడా కాలనీలలో కరువైందని ఐలాపూర్ మాణిక్ యాదవ్ అన్నారుఆ విధంగా పర్మిషన్స్ ఇష్టానుసారంగా ఇచ్చి లేవట్లు ఎస్టాబ్లిష్ చేశారని అన్నారుపటేల్ కూడా పరిధిలో అందరు ఐటీ ఎంప్లాయిస్ అని వాళ్లకు ఎలక్ట్రిసిటీ చాలా అవసరమని, ఐటీ ఎంప్లాయిస్ అందరూ వర్క్ ఫ్రమ్ హెూమ్ జాబ్ చేస్తున్నారని, విద్యుత్ చాలా అవసరమని వేసవికాలం మొదలైందని దయచేసి వోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ తో మాణిక్ యాదవ్ వివరించారు,పదవుల కాలం ముగిసిన వారితో శంకుస్థాపనలు చేయించకూడదని అని అన్నారు ఇక్కడి ప్రజలను స్థానిక నాయకులు చాలా మోసం చేశారని వాళ్ళందరికీ న్యాయం మీరే చేయాలని కమిషనర్ తో మణిక్ యాదవ్ కోరడం జరిగింది, పటేల్ కూడా పరిధిలో ఉన్న డ్రైనేజీ సిసి రోడ్లు, విద్యుత్ సమస్యను వెంటనే తీర్చాలని మాణిక్ యాదవ్ కమిషనర్ ని కోరారు,

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో సుదర్శన యాగం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 17 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, సికింద్లపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం చిత్త నక్షత్రం పురస్కరించుకొని సోమవారం ఆలయ ప్రాంగణంలో శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ హెూమం కార్యక్రమాన్ని ఆలయ పూజారి ధనుంజయ శర్మ, పేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు.



## చిన్నతుప్పర గ్రామంలో ఆరు సంవత్సరాలుగా... సిపిఎల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న శ్రీకాంత్ గౌడ్

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ముస్త పార్టీ శ్రీకాంత్ గౌడ్ అండ్ బ్రదర్స్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం చిన్న తుప్పర గ్రామంలో....నాలుగు రోజులుగా చిన్నతుపుర గ్రామంలో సిపిఎల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఇది టోర్నమెంట్ కి గత ఆరు సంవత్సరాలుగా స్పాన్సర్ గా నిలుచుతూ ముస్తపార్టీ శ్రీకాంత్ గౌడ్.అండ్ బ్రదర్స్ సహకారాలతొ గత ఆరు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఈ యొక్క టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు ఈ యొక్క టోర్నమెంట్లో నాలుగు టీమ్ లు పాల్గొని దిగ్విజయంగా పూర్తి చేసుకున్నాయి ఈ ఒక్క టోర్నమెంట్లో విజేతలుగా శ్రీకాంత్ టీం గెలిచింది రన్నర్ ఆఫ్ గా సందీప్ టీం రావడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి పాల్గొనడం జరిగింది మరియు గ్రామ యువకులు రఘుపతి, రాఘవేందర్, శేఖర్, వినయ్, రాము, మల్లేష్, శ్రావణ్, ఎం శేఖర్, సాయిబాబా, విజయ్, భరత్, రమేష్, ప్రవీణ్, హరికృష్ణ, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చౌటుప్పల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం రోజున దేవాలయ ఆవరణలో ఘనంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి చైర్మన్ మరియు ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించారు.చైర్మన్గా బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలుగా కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేశం, ల్వరకాల వెన్నెల రవి గౌడ్,తూర్పాటి నరసింహ ను ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాపై నమ్మకంతో ఈ యొక్క దేవాలయ చైర్మన్గా మరియు మా ధర్మకర్తలను ఎన్నిక చేయడంలో సహకరించినందున మరింత బాధ్యతతో దేవాలయ అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా చౌటుప్పల్ ప్రాంత విద రాజకీయ నాయకులు వ్యాపారస్తులు పుర ప్రముఖులు దేవాలయాభివృద్ధికి సహకరించాలని కోరారు. సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు ధర్మకర్తల ఎన్నిక సంబంధించి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు హృదయ పూర్వక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహగౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్,బడుగు మాణిక్యం, ముత్యాల భూపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్స్ సందగల్ల విజయ,బొడిగె అరుణ బాలకృష్ణగౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,మంచి కంటి భాస్కర్ గుప్తా సోమవారపు సత్తయ్య గుప్తా, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,గుజ్జుల రవీందర్ రెడ్డి, బడుగు శ్రీరాములు,పోలోజు రాజు,అమ్మానాన్న పుణ్యక్షేత్రం వ్యవస్థాపకులు గట్టు శంకర్ పాశం సంజయ్ బాబు,బొంగు జంగయ్య గౌడ్,కోసనం రామిరెడ్డి ఉప్మాగుల రమేష్ గౌడ్ రావుల స్వామి,కేతరాజు అచ్చయ్య,బడుగు బాలరాజు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, చింతల తిరుమలరెడ్డి, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, లింగాల లింగస్వామి గౌడ్, బత్తుల విప్లవ గౌడ్,దేప రాజు, చెరుకు లింగస్వామి గౌడ్, పందుల రాజేష్ గౌడ్,బొబ్బిలి శ్రీనివాస్, బొబ్బిలి రాజు, బొబ్బిళ్ళ సామ్రాట్, బండమీద ఎల్లయ్య, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు,గోష్క బిక్షపతి, గోష్కఅంజయ్య, నాంపల్లి శ్రీనివాస గుప్తా, కంచరకుంట్ల రామ్ రెడ్డి,పస్తం గంగరాములు,చిరంజీవి పాక, చింతకింది అంజయ్య గౌడ్, నాగభూషణ్ చారి, అనుముల శ్రీనివాస్,గోశిక రవి,ఉడుగు రమేష్ గౌడ్,మునుకుంట్ల జంగయ్య గౌడ్,పబ్బు శిరిగౌడ్, దాకోజి అజయ్,తదితరులు పాల్గొన్నారు.



## కొండారెడ్డిపల్లిలోఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రేమ్కుమార్ గౌడ్

:ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు కానం ప్రేమ్ కుమార్ గౌడ్

ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కానం ప్రేమ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):

కానం. ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ....ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కానం ప్రేమ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం రోజున రంగా రెడ్డి జిల్లా కేశంపేట్ మండలంలో ని కొండారెడ్డిపల్లి గ్రామంలో కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మజీద్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవీందర్ గౌడ్ ,జగన్మోన్ రెడ్డి, త్రిప్పిశెట్టి దర్శన్,యాదగిరి, రమేష్, శేఖర్, దశరథ్,ఎండ్ ఖాజా పాషా,రఫీక్, షేక్ హుస్సేన్, వట్టెల లింగం,కుమార స్వామి,కర్నేకోట నరేష్, మహ్మద్, ఏర్పుల నర్సింహా, అసిఫ్,శ్రీకాంత్ గౌడ్,సురేష్ యాదవ్, అరవింద్ ప్రజాపతి,యాకుబ్,ఈటమోని లింగం,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## నల్లా నీళ్లు రాక నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరుబాట చేపట్టింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా అవ్వారి రామేశ్వరి గోశిక కరుణాకర్ చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 18. 14. 16 వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యల పై సర్వే నిర్వహించడం జరిగింది. హనుమాన్ నగర్ ఏరియాలో నల్ల నీళ్లు రాక నెలలు గడుస్తున్న మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడంలేదని ఐదు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా ఇంటికి మూడు డ్రమ్ములు వాటర్ మున్సిపల్ సిబ్బంది పోయడం వల్ల మా కుటుంబాలకు సరిపడా నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని హనుమాన్ నగర్ ప్రాంతంలో పాత బోర్లు రిపేర్ చేసి కాలనీవాసులకు నీటిని అందరికీ అందించాలని ప్రజలందరూ వేడుకోవడం జరుగుతుంది అదేవిధంగా తంగడిపల్లి రోడ్డు నుండి మురికి కాలువ మీద కబ్జా చేసిన ఇల్లును కూల్చివేసి మురికి కాలువను యధావిధిగా వెళ్లే విధంగా చూడాలని మున్సిపల్ అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.చౌటుప్పల్ హైవే ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా సర్వీస్ రోడ్ లో నిర్మిస్తున్న డ్రైనేజీ నాణ్యత లోపాలు సరిచేసి త్వరగా నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ బావండ్లపల్లి స్వామి సప్పిడి శ్రీనివాసరెడ్డి ఎండి జానీ హరీష్ రెడ్డి రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అధికారులు గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి.....

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్**

**ప్రజా గొంతుక మార్చి 17 అశ్వారావుపేట నియోజవర్గ ప్రధినిధి**



ములకలపల్లి:అధికారులు గిరిజనులకు సేవ చేయాలనే దృక్పథంతో ఈ జిల్లాలో పనిచేస్తున్నారని,గ్రామాలలో పనిచేసే గ్రామ సెక్రటరీలు అధికారులకు మరియు గ్రామ ప్రజలకు వారధిగా ఉండి వారికి సంబంధించిన సమస్యలను పరిష్కరించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.సోమవారం నాడు ములకలపల్లి మండలం చంద్రుకుంట గ్రామములో పోడు పట్టా రైతుల కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పోడు పట్టా భూములలో బోర్లు వేయించుకున్న గిరిజన రైతులకు సంబంధించిన బోర్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల కుటుంబాల సంక్షేమానికి మరియు వారి సమస్యలు పరిష్కరించడానికి ఎస్టీ కమిషన్ ఒక కోర్టు లాంటిదని ఏ సమస్యనైనా లిఖితపూర్వకంగా తెలిపితే తప్పనిసరిగా పరిష్కరిస్తామని అన్నారు. కొండరెడ్ల గిరిజనులకు ప్రవేశపెట్టే ప్రతి పథకం 100% సబ్సిడీతో లభిస్తుందని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్నవి జిల్లా కలెక్టర్ పరిష్కరిస్తారని, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి ప్రాజెక్టు అధికారి పరిష్కరిస్తారని, మిగతావి నా దృష్టికి తీసుకొని వస్తారని తప్పనిసరిగా అన్ని సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అధికారులు గిరిజన రైతులకు అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పండే పంటలు వేసుకునేలా చూడాలని పోడు పట్టాలందిన రైతులు కొత్తగా పోడు కొట్టకుండా ఉన్న వాటిని సాగు చేసుకోవాలని, మిగిలిన గిరిజన రైతులకు తప్పనిసరిగా పోడు పట్టాలు అందిస్తారని, తమ పొలాలకు తప్పనిసరిగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తారని, ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం కొండరెడ్ల గిరిజనులకు అందే విధంగా చూస్తామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ మాట్లాడుతూ ఫారెస్ట్ భూములకు సంబంధించిన పోడు పట్టాలు 70 వరకు పెండింగ్లో ఉన్నాయని వాటిని డీఎల్సి సమావేశం ద్వారా పరిష్కారం చేస్తామని, పోడు పట్టాలకు సంబంధించిన గిరిజనులు ఎవరు అధికారుల చుట్టూ తిరగవలసిన పనిలేదని గ్రామంలో ఒక జాబితా తయారుచేసి అందరికీ పోడు పట్టాలు అందిస్తామని అన్నారు. ప్రతి ఒక్క గిరిజన కుటుంబాలు తాతల కాలంనాటి సంస్కృతి సాంప్రదాయాలు మరవకూడదని ప్రతి ఒక్కరు సబ్సిడీ ద్వారా అందించే రుణాలు లబ్ధి పొంది తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధంగా వ్యవసాయం చేసుకోవాలని ముఖ్యంగా ఇప్ప పూలకు సంబంధించిన మొక్కలు మల్బరీ తోటలు కుంకుడుకాయ మొక్కలు, కరక్కాయ మొక్కలు విరివిగా వేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని, అలాగే పామాయిల్ మొక్కలు వేసుకొని అందరి పంటలుగా మునగ చెట్లు వేసుకోవాలని ఆరు నెలల్లో ఆదాయం తప్పనిసరిగా సమకూరుతుందని అన్నారు. అధికారులు వినకపోతే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు అందిస్తామని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ పిల్లలను బాగా చదివించి వృద్ధిలోకి వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యలకు సంబంధించిన 60 మంది గిరిజన రైతులకు 218 ఎకరాల పోడు పట్టాలు అర్హులైన వారికి అందజేశామని,పోడు పట్టాలు అందిన గిరిజన రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడితో వచ్చే పంటలు వేసుకోవాలని అందుకు కరెంటు బోరు మోటార్లు విద్యుత్ కనెక్షన్ తప్పనిసరిగా ఇప్పిస్తామని, పంటలు వేసే విధానంలో కూడా మార్పులు చేసుకోవాలని, కొత్తగా ఎవరు కొట్టవద్దని ఉన్నదాంట్లోనే ఆదాయ వనరులు పెంచుకొని పంటలు బాగా పండించుకొని ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలని అన్నారు. అనంతరం గ్రామస్తులు వారి యొక్క గ్రామంలోని సమస్యలను ఎస్టీ కమిషన్ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జీవిఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు,ఆర్డీవో మధుసూదన్,డిఎఫ్ఓ కృష్ణ గౌడ్,ఎస్సీ ఎంపీడీసీఎల్ మహేందర్,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ,ఏఓ సున్నం రాంబాబు,తాసిల్దార్ పుల్లారావు,ఎంపీడీవో రేవతి,వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు,అందజేత

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వరంగల్ తూర్పు 41వ డివిజన్ లో ఠాగూర్ విద్యా మందిర్ హై స్కూల్ లో బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్,బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ యూత్ నాయకుడు మైదం వంశీ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు అందించడం జరిగింది.పరీక్షలు బాగా రాసీ పాఠశాలాకీ,గురువులకి,తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు మైదం వంశీ,మైదం అరవింద్,మైదం బన్నీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19,20, తేదీలలో జరిగే ఎం సి పి ఐ యు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు సర్వం సిద్ధం

ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి17) సూర్యాపేట:




ఈనెల 19,20 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో రెండు రోజులపాటు నిర్వహించు భారత కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎం సి పిఐ యు తెలంగాణ రాష్ట్ర శిక్షణ తరగతులకు సర్వం సిద్ధం చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ లు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ1984 లోమాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన ఎం సి పి . కాలక్రమేనా ఎంసిపిఐ. ఎంసిపిఐయు లు దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలకు విస్తరించి తెలంగాణ లో 25 జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తూ నిత్యం ప్రజా సమస్యలపై పనిచేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. మాజీ ఎంపీ బి.యన్ రెడ్డి, ఓంకార్ ఉప్పల మన్సూర్ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజాస్వామ్యం సామాజిక న్యాయంతో పాటు కమ్యూనిస్టులు ఐక్యత కోసం అణగారిన కులాలు అట్టడుగు వర్గాలు అభివృద్ధి కావాలని వెనుకబడిన ప్రాంతాల ప్రజల కోసం ఎంసిపిఐ యూ కృషి చేస్తుందని తెలిపారు. సూర్యాపేటలో జరుగు ఈ శిక్షణా తరగతులకు ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, పార్టీ పోలిటి బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్రెడ్డి. రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రవి హాజరవుతున్నారని , ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాయం పేరు ను ప్రభుత్వం యధావిధిగా కొనసాగించాలి

ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి అశోక్ ప్రజా గొంతుక న్యూస్,(మార్చి17) సూర్యాపేట:



తెలంగాణ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంగా పేరు మార్చడాన్ని ఆర్యవైశ్య యువజన సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే ప్రభుత్వం ఉత్తర్వులు రద్దుచేసి పొట్టి శ్రీరాములు పేరు ను యధావిధిగా కొనసాగించాలని సూర్యాపేట ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి అశోక్ కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1985 సంవత్సరంలో భావితరాలకు ఆయన విశిష్టతను తెలియజేసే విధంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంగా ఆనాటి ఎన్టీఆర్ ప్రభుత్వం నామకరణం చేసిందని గుర్తు చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి ఒక రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని భారత దేశ స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీతో కలిసి దేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మూడు పర్యాయాలు జైలు జీవితం గడిపి క్రియా కీలక పాత్ర పోషించాడని తెలిపారు. పొట్టి శ్రీరాములు గొప్ప మహనీయులని ఒక రాష్ట్రానికి ఒక ప్రాంతానికే పరిమితం చేయవద్దని ఆర్యవైశ్యుల కుటుంబానికి చెందిన వ్యక్తిగా చూడవద్దని హరిజన ఉద్యమంలో కూడా పాల్గొన్నాడని చెప్పారు. ప్రభుత్వం వెంటనే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఆర్యవైశ్య నాయకులు బజ్జూరి శ్రీనివాస్, శీలా శంకర్, ఓరుగంటి సంతోష్, బిక్కుమల్ల సంతోష్, యామా సంతోష్, పాలవరపు నరసింహారావు, బెలిదే నాగేందర్, ఇమ్మడి సందీప్, తదితరులు పాల్గొన్నారు




# కాంగ్రెస్ ప్రభుత్వానిది పైశాచిక ఆనందం.

కాంగ్రెస్ ప్రభుత్వం తీర స్థాయిలో ఆగ్రహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 17:

మెదక్ జిల్లా. శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మలు దహనం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. గ్రామాలలో త్రాగునీరు లేక, విద్యుత్ సరఫరా లేక, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయలేక పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గోరే వెంకట్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముద్దగల లక్ష్మీ నరసయ్య, కుంట లక్ష్మణ్, యాదయ్య గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ డే వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు




ఎలిగేడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి పరీక్ష రాయున్న విద్యార్థులకు వేడి కోసం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి రేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంటల దేవేందర్ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు పదవ తరగతి పరీక్షల లో ప్రతి విద్యార్థి మంచి జి పే ఏ లు సాధించాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వావిలాల మల్లన్న జాతరలో ఐలాపూర్ మాణిక్ యాదవ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు మార్చ్ 17,



జిన్నారం మండలం వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన మల్లన్న జాతర ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్రమైన వేడుకలో బీ ఆర్ ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొని, మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, మల్లన్న స్వామి కృపతో గ్రామ ప్రజలు, భక్తులు సుఖసంతోషాలతో ఉండాలని, ఆరోగ్య సంపదలు కలగాలని ప్రార్థించారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో పూజలు, ప్రత్యేక హోమాలు, నిర్వహించబడింది. భక్తులు బోనాలు, ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని భక్తిభావాన్ని ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శివయ్య పాటలతో జాతర మరింత వైభవంగా సాగింది. ఈ పవిత్రమైన సందర్భంగా మాణిక్ యాదవ్ గ్రామ ప్రజలతో కలిసి, వారి సమస్యలను తెలుసుకుని, భవిష్యత్తులో అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ మాణిక్ యాదవ్ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నాలా పూడికతీత పనులు ప్రారంభించిన రామచంద్రపురం కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మార్చ్ 17,



ఈరోజు రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ రామాలయం రోడ్ లో ఉన్న బ్రిడ్జి వద్ద నాలాలలో చెత్తను తొలగించడానికి మరియు శుభ్రం చేయించడానికి జిహెచ్ఎంసి డిపార్ట్మెంట్ ద్వారా సుమారు 40.00 లక్షతో లింగంపల్లి కనుకుంటా నుంచి సాయి జ్యోతి నగర్ కాలనీ ఉస్కేబావి వరకు ఉన్న నాలాలో డిసిల్టింగ్(నాలా పూడికతీత) పనులు ఈరోజు స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ దివ్య జ్యోతి,కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.అలాగే ఈ ఎండాకాలంలో చెత్త చెదారం ఎక్కువ ఉండడంతో నాలా చుట్టుప్రక్కల ప్రజలు తీవ్రమైన దుర్వాసనతో మరియు దోమల బెరడ నుంచి ప్రజలను రక్షించడానికి,రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ డిసిల్టింగ్ పనులు జరిపిస్తున్నాం అని కార్పొరేటర్ తెలిపారు.వారితో ప్రభాకర్ రెడ్డి,నరేంద్ర బాబు,ప్రవీణ్ కుమార్,ప్రతాప్ రెడ్డి,శ్రీ సాయి నగర్ అధ్యక్షులు వీర్శెట్టి,గోవర్ధన్ రెడ్డి,మహాగోళి,మునీందర్,వెంకట్ రావు,ఆకుల రవి,గోపాల కృష్ణ,అనంతయ్య,నాగరాజు,నాగ సంగప్ప తదితరులు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం భూపతిమల్లంపల్లి గ్రామానికి చెందిన బూర రఘు బాబు గతంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యువజన సంఘం జిల్లా కార్యదర్శి గా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి బీసీ యువతకు నిదర్శనంగా నిలుస్తూ ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివి పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా సాధించి ఉన్నతమైన సబ్ ఇన్ స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బూర రఘు బాబు వివాహ విందు కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవితం కోనసాగించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరెగంటి నాగరాజు, నర్సంపేట నియోజకవర్గ నాయకులు మండల రాజు గౌడ్, బీసీ సంఘం నాయకులు నూనె రంజిత్, మారపాక రమేష్, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, బూర జగన్ లు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల గొంతుక ఎంపీ రఘునందన్ రావు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 17:




మెదక్ జిల్లా పార్లమెంటు సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు రెండు రోజుల క్రితం తిరుమల తిరుపతిలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలపై శ్రీవారి దర్శనాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఘాటుగా రెండు రోజుల క్రితం హెచ్చరించడంతో వెంటనే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసులు లేఖలను స్వీకరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయంపై శివంపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత ఆర్మీ శిక్షణ కోరకు దరఖాస్తు చేసుకోవాలి...- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



అగ్నిపథ్ నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఆర్మీ ఉద్యోగం కొరకు సన్నద్ధ మయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ కోసం సెలక్షన్ ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు మెడికల్ టెస్ట్ ఫిజికల్ టెస్ట్ రాత పరీక్ష నిర్వహించి అర్హత పొందిన అభ్యర్థులకు భోజనం , వసతి తో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. అగ్నిపద్ రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు ఈవెంట్స్ కోసం ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశం కేవలం పెద్దపల్లి జిల్లా యువకులకు మాత్రమే ఉంటుందని అన్నారు. అభ్యర్థులకు 01 అక్టోబర్ 2004 నుంచి 01 ఏప్రిల్ 2008 మధ్య జన్మించి ఉండాలని అన్నారు.ఆసక్తిగల యువకులు ఆన్ లైన్ లో అగ్ని పథ్ కు దరఖాస్తు చేసుకొని , దరఖాస్తు చేసుకున్న ఫారం తో నేరుగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని, వివరాలకు 9440167222,8333044460,9573688952 నెంబర్లలో సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 2 లక్షల రుణమాఫీపై బిఆర్ఎస్ బిజెపి దుష్ప్రచారం మంత్రి శ్రీధర్ బాబు

- రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగమే పరిశ్రమలు రాక మంత్రి శ్రీధర్ బాబు- నూతన వ్యవసాయ పద్దతులను కర్షకలోకానికి పరిచయం చేయాలి ఒకేదఫాలో రూ.2లక్షల రుణమాపీపై టిఆర్ఎస్/బీజేపీ దుష్ప్రచారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణస్వీకారంలో మంత్రి శ్రీధర్ బాబు మార్కెట్ కమిటీలో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చాం: కాంగ్రెస్ నేత కేఎల్ఆర్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో....రైతులకు ఒకేదఫాలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.ఇవాళ మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా దుష్ప్రచారంపై తీవ్రంగా మండిపడ్డారు.ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తే కళ్లులేని కబోదిళ్లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యవసాయం ఆధారిత కొత్త పరిశ్రమలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి చెప్పారు.కొత్త పరిశ్రమలకు రంగారెడ్డి జిల్లా అన్నదాతల భూముల త్యాగమే ఇక్కడి అభివృద్ధికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... వ్యవసాయ మార్కెట్ కమిటీలో అన్ని వర్గాలకు, కులాలకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని కేఎల్ఆర్ చెప్పారు.రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగమే నేటి యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు అన్నారు. కొత్తకమిటీ కర్షకలోకానికి మంచి చేయాలని, అవగాహన పెంచాలని రైతుబిడ్డ లక్ష్మారెడ్డి చెప్పారు.అంతకు ముందు తుక్కుగూడలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కు ఘన స్వాగతం లభించింది.మహేశ్వరం పట్టణంలో స్వాగతతోరణం, కాంగ్రెస్ జెండాలు,వాహనశ్రేణితో భారీ స్వాగతం పలికారు.



# గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం ...

- బీసి గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ మణి దీప్తి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని , మార్చి 31, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని బీసి గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ మణి దీప్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నడిచే బీసీ బాలికల బాలుర పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6,7,8,9 (ఇంగ్లీష్ మీడియం) తరగతులలో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించి నట్లు తెలిపారు.ఆసక్తి గలవారు మార్చి 31 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న ఉంటుందని, వివరాలకు %ట్ట్రజూం://ఎస్త్రఎఝుుఎఅంంఅశీఅం.శీతీస్త్ర% ను పరిశీలించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే జగదీష్ రెడ్డినీ సస్పెన్షన్ ను ఎత్తి వేయాలి

తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తి వేయాలనితెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులుబిషప్ దుర్గం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రం లోని శాంతినగర్ 5వ వార్డు నందు బేతెస్థ చర్చ్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో అమలు చేయని హామీలు అబద్ధాలుగా ఉన్నాయంటూ తెలంగాణా స్వరాష్ట్ర ఉద్యమ నాయకులు, ప్రజా సమస్యలు తన ఊపిరిగా భావిస్తూన్నా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలకు ఇస్తామన్నా హామీలు ఎక్కడ అనీ మాట్లాడితే దళిత స్పీకర్ ను అవమానించాడంటూ అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం కాంగ్రెస్ కుట్రపూరిత చర్య అనీ,సస్పెన్షన్ చేయడం అంటే ప్రజా సమస్యలను ఖునీ చేయడమే అనీ, జగదీష్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండింస్తూన్నామని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవ పాస్టర్స్ కు పది వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ అబద్దాలు చెప్పి ఓట్లు దండుకొని మోసం చేసిందనీ, మొన్న కులఘణంకనలో కూడా క్రైస్తవుల ఊసు లేకుండా రాష్ట్ర క్రైస్తవ ప్రజలను మోసం చేశారని,చిత్త శుద్ధి ఉంటే ఈ బడ్జెట్ లోనే ముప్పై వేలకోట్లు క్రైస్తవ సంక్షేమానికి కేటాయించాలని, వెంటనే హైదరాబాద్ లో క్రైస్తవ భవనం పనులు ప్రారంభం చేయాలనీ, క్రైస్తవుల పట్ల చర్చి లపై దాడులను అరికట్టడంలో మత స్వేచ్ఛను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందననీ రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ నాయకులు చింత మనిషే,బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, సి. హెచ్. కిరణ్ కుమార్, పి. సామెల్, యల్క ప్రభాకర్, బోడ లూకా, పి. వి. బోయాజ్, యాకోబు, రూబెన్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ తోనే బీసీ లకు న్యాయం జరుగుతుంది

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు
ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



తెలంగాణలోని బడుగు బలహీన వర్గాలకు నేడు చారిత్రాత్మక దినం అన్నారు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు..42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లును చట్టసభల్లో ఆమోదంతో బడుగుర బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపితమైందన్నారు.చారిత్రాత్మక బీసీ బిల్లును ప్రవేశపెడుతున్న కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసిరాకపోతే బీసీ సామాజికవర్గం ఆ పార్టీలను ఎన్నటికీ క్షమించదని ఆయన విమర్శించారు.బీజేపీ వారికి నిజంగా బీసీలకు న్యాయం చేయాలని ఉంటే దీన్ని కేంద్రంలో కూడా ఆమోదించేలా బీజేపీ అధిష్టానాన్ని ఒప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లును చట్టసభల్లో ఆమోదంతో కాంగ్రెస్ పార్టీయే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని మరోసారి రుజువయ్యిందన్నారు.సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని చెప్పడానికి బీసీ రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభల్లో ప్రవేశపెట్టడమే దీనికి నిదర్శనం అన్నారు..ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కులగణన పూర్తి చేసి కాంగ్రెస్ చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాని డిమాండ్ చేస్తున్నా,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నామన్నారు.బీజేపీ నేతలకు చిత్త శుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలపాలని వేణు డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం ప్రభుత్వ విద్యారంగ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

నల్గొండ..ఖమ్మం.. వరంగల్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీపాల్ రెడ్డికి ఘన సన్మానంఖమ్మం- నల్గొండ- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలుపొందిన అనంతరం మొదటిసారిగా ఖమ్మం జిల్లాకు విచ్చేసిన పి ఆర్ టి యు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని అనంతరం మధిరకు విచ్చేసిన సందర్భంగా మధిర టీవీఎం పాఠశాల ఆవరణలో వారిని పి ఆర్ టి యు మధిర మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను ఆదరించి గెలిపించిన ఉపాధ్యాయులు అధ్యాపకులకు గెలుపు కోసం కృషి చేసిన ప్రతి పి ఆర్ టీ యూ కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని నా గెలుపు ఉపాధ్యాయ ఆత్మగౌరవానికి ప్రతీక అని ఈ ఎన్నికలో రాజకీయ, కార్పోరేట్ శక్తులను పక్కనపెట్టి ఉపాధ్యాయునిగా ఉన్న నన్ను మండలికి పంపాలి అని ఉపాధ్యాయులు అధ్యాపకులు నిర్ణయం తీసుకోవడం అభినందించదగిన విషయమని ఏ నమ్మకంతో అయితే నన్ను గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఉపాధ్యాయులు అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.త్వరలోనే సి పి ఎస్ రద్దు ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు పెండింగ్ డీఏలు పిఆర్సి గురుకుల ఉపాధ్యాయ సమస్యలు కేజీబీవీ సమస్యల పరిష్కారం అవుతాయని ఆకాంక్షించారు.పి ఆర్ టి యు మధిర మండలశాఖ ఆధ్వర్యంలో శ్రీపాల్ రెడ్డి ని శాలువా,పూలమలతో ఘనం గా సత్కరించారుకార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యలమద్ది.వెంకటేశ్వర్లు ఆర్ రంగారావు జిల్లా మాజీ అధ్యక్షులు మోత్కూరు మధు మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్‌జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి రాష్ట్ర బాధ్యులు పుట్లూరి వెంకట రెడ్డి డి వెంకటేశ్వరరావు ఎస్ కె మదార్ టీ కృష్ణారెడ్డిమధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి పోలె సుధాకర్‌జిల్లా బాధ్యులు సి ఎహె వి రవి కుమార్ కొమ్ము శ్రీనివాసరావు బి వి ఆర్ కోట జయరాజు కొలగాని ప్రసాదరావు పిల్లి నరసింహారావు ఎల్ అప్పారావు ఎం డి జమీర పి డి పి జ్యోతి టీ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివలింగ విగ్రహ ప్రతిష్టాపన

పరిగి బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ మారుతి కిరణ్ బూనేటి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు చౌడాపూర్ మండలం బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రజా గొంతుక, చౌడాపూర్:



సోమవారం రోజున మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో శ్రీ శ్రీ శివలింగ విగ్రహ ప్రతిష్టాపన మహొూత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఉత్సాహంగా ముందుకు రావాలని, దైవచింతనా భక్తిశ్రద్ధలతో ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు బీజేపీ నాయకులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి వారితోపాటు కేంద్ర,టెలికాం అడ్వైజర్ కమిటీ నెంబర్ గణపురం వెంకటయ్య ,చౌడాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బంధ్యయ్య ,కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ,చౌడపూర్ మండల ప్రధాన కార్యదర్శి పాల రాజశేఖర్,కిసాన్ మోర్చా మండలం అధ్యక్షులు మాసయ్య,బిజెపి సీనియర్ నాయకులు పురుషోత్తం,మల్లయ్య ,రామాంజనేయులు ,శ్రీశైలం,మాన్యనాయక్, తిరుమలతిరుపతయ్య,పెద్దబావికృష్ణయ్య ,వినోద్ ,బిజెపి యువ నాయకులు శివకుమార్,సంతోష్,రాజు, మొగులయ్య,శ్రీహరి,గుట్ట పాండు,సుదర్శన్ గోవర్ధన్,తదితరులు పాల్గొనడం జరిగింది.



# చిన్న కొండూరులో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

సోమవారం రోజున బయోటెక్నాలజీ విభాగం పశువైద్య కళాశాల రాజేంద్రనగర్ పివి నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో ఐసిఏఆర్-ఏఐఎన్పి మరియు పశుసంవర్ధక శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా వారి సహకారంతో చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు 350 పశువుల గర్భకోశ వ్యాధులకు చికిత్స చూడి పరీక్షలు నివారణ మరియు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్య కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటరమణ డాక్టర్ కళ్యాణి డాక్టర్ గోపాల డాక్టర్ విశ్వేశ్వర్ డాక్టర్ రమేష్ మరియు పశువైద్యాధికారులు డాక్టర్ పృథ్వి డాక్టర్ శశిధర్ రెడ్డి డాక్టర్ వెంకన్న డాక్టర్ రామచంద్రారెడ్డి మరియు పశువర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ముందస్తు అరెస్టులు సరికాదు.

జిల్లా సిఐటియూ గౌరవాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 17:

రాష్ట్ర టీవీఏసి జేఏసీ ఏలాంటి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లేకున్నా మెదక్ జిల్లాలో ఉన్నటువంటి ఆర్టిజన్ లను ముందస్తు అరెస్ట్ చేయడం సరియైనది కాదు అన్ని మెదక్ జిల్లా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి అన్నారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆర్టిజన్స్ కి కన్వర్షన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం సరియైనది కాదు అన్ని అన్నారు. ఇప్పటికైనా ఆర్టిజన్స్ పై చిత్తశుద్ధి ఉంటే కన్వర్షన్ ఇస్తున్నామని సంబంధిత శాఖ మంత్రి అసెంబ్లీలో ప్రకటన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.అలాగే అన్ని సబ్ స్టేషన్లలో మెయింటినెన్స్ ను. నాలుగోవ ఆపరేటర్ను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా టిజియూ ఈఈయూ సిఐటియు అధ్యక్షులు మనే. నర్సింలు వైస్ ప్రెసిడెంట్ జిన్నా.నాగరాజు డివిజన్ నెంబర్ జిన్నా .యాదగిరి పాల్గొనడం జరిగింది.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి.. -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలానికి చెందిన ఎం.అంజమ్మ.సుల్తాన్ పూర్ గ్రామ శివారులో తన తండ్రికి 10 గుంటల వ్యవసాయ భూమి ఉందని,తన తండ్రి మరణించినందున ఆ భూమిని ధరణి లో తన పేరు పై చేర్చి పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఎలిగేడు కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఏ.శంకరవ్వ తమ గ్రామంలో ప్రాజెక్టు కింద ముంపుకు గురైందని, ఆడపిల్లల కూలి వేతనం ఆర్ఐ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న కష్టం వృధా అయిపోయింది.... భారీ ఆస్తి నష్టం

- 3 ఎకరాల సొప్ప మరియు గడ్డి పంటకు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధమైపోయింది కోళ్లపడకల్ గ్రామంలో అగ్ని ప్రమాదం %-% రైతుకు భారీ నష్టం- ఈ ప్రమాదంతో కిష్టయ్య సంవత్సరంతా చేసిన శ్రమ వృధా అయిపోయింది. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామానికి చెందిన చిన్న రైతు చేపంగి కిష్టయ్య తన పొలంలో సాగుచేసిన 3 ఎకరాల సోప్ప మరియు గడ్డి పంట నిప్పు ద్వారా అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన సోమవారం (17-03-2025) మధ్యాహ్నం చోటుచేసుకుంది.అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఎండ వేడిమి లేదా పొలం సమీపంలో అగ్నిని ఉపయోగించడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చు అని అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంతో పొలం యజమానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది.గంటలపాటు అగ్నిమాపక చర్యలు కొనసాగాయి.స్థానిక రైతులు,గ్రామస్తులు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు.చేపంగి కిష్టయ్య ఏడాది పాటు కష్టపడి సాగుచేసిన 3 ఎకరాల సోప్ప మరియు గడ్డి పంట ఒక్కసారిగా నిప్పు కారణంగా పూర్తిగా దగ్ధమైంది.ఈ ప్రమాదంతో ఆయన సంవత్సరంతా చేసిన శ్రమ వృధా అయిపోయింది.పంట నష్టంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్రంగా నష్టపోయారు.ఈ ప్రమాదంపై సంబంధిత వ్యవసాయ అధికారులు స్పందించి,పొలం పరిస్థితిని పరిశీలించి,తగిన పరిహారం అందించాలి అని కిష్టయ్య కోరుతున్నారు.రైతుల కష్టానికి ప్రభుత్వం అండగా ఉండాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం

ప్రజా గొంతుక /మల్యాల



మాల్యాల మండల కేంద్రానికి చెందిన సట్ట లత కార్మికురాలి ఇల్లు ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా కాలిపోయింది.మూడు సంవత్సరాల క్రితం భర్త అంజయ్య చనిపోయాడు.నిరు పేద కుటుంబం వారికి కుమారుడు ఉన్నాడు.ఇంటిలోని సామాగ్రి నిత్యవసర వస్తువులు వారి దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. కనీసం తినడానికి తిండి లేని పరిస్థితుల్లో మన నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నెలకు సరిపడ నిత్యావసర సరుకులను బాధిత కుటుంబానికి అందించారు.ఫౌండేషన్ వ్యవస్థాపకలు కీసరి గణేష్ మాట్లాడుతూ మన నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా జిల్లాలో అనేక సేవ కార్యక్రమాలు చేపడుతున్నాం అని సేవ చేయాలానే ఆలోచన కలిగిన ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ లో మమేకం చేసుకొని ముందుకు వెళుతున్నాం అని అదేవిదంగా సేవ చేయాలనే ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరిని మా ఫౌండేషన్ ఆహ్వానిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమములో కోరేపు వెంకటేష్, రుత్త కిషన్, శనిగరపు తిరుపతి, కట్కం వినయ్, కోరేపు భూమేశ్వర్,అంజయ్య,కిసరి సాయి చందు,అప్పల మధు,రుత్త గంగాధర్,గడుగు అనురుత్, కొరెపు వెంకటేష్ చిన్న, కోరేపు వరుణ్ ,కనగర్తి శ్రీనివాస్,కోరేపు శ్రీకాంత్,కొట్టేపెల్లి బాబు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలి

బీఆర్ఎస్ ఎస్సీ లీగల్ సెల్ న్యాయవాదులు
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని బీఆర్ఎస్ ఎస్సీ లీగల్ సెల్ న్యాయవాదులు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ ఎస్సీ లీగల్ సెల్ న్యాయవాది దప్పుకు మల్లయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారునిగా, క్యాబినెట్ మంత్రిగా, ప్రజా పథకాల రూపకల్పనలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికృషి చేశారన్నారు.దళితుల అభ్యున్నతికి కృషి చేస్తూ, దళితులకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించారన్నారు.నేడు ఆయనను దళితులకు దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ ను డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కల్పించాలన్నారు.ఈ సమావేశంలో దప్పుకు మల్లయ్య, తలమల్ల హుస్సేన్, ఊట్కూరి సైదులు, జిలకర చంద్రమౌళి, చిప్పలపల్లి చిరంజీవి, మీసాల శ్రీనివాస్, దప్పుకు వంశీ, కోట అంజిబాబు




# ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా ఎంపికైనఅమీనాబాద్ మోడల్ స్కూల్ను సందర్శించిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్యవంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది ఈ పథకంలో ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధోసంపతి పెంపుకు కృషి పెంపొందించడం కోసం ఈ కోటి రూపాయలను ఐదు సంవత్సరాలలో ఖర్చు చేస్తుంది ప్రతి సంవత్సరానికి 20 లక్షలు, వీటిలో ప్రతి విద్యార్థిని విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్తుంది ఏకరూప దుస్తులను పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తుంది. సైన్స్ మ్యాథ్స్ లాబరేటరీలను ఏర్పాటు చేస్తుంది విద్యార్థుల క్రమశిక్షణ కోసం %చీజజ% ని ఏర్పాటు చేస్తుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తుంది రుచికరమైన పౌష్టికమైన భోజనం అందిస్తుంది డిజిటల్ క్లాసుల రూమ్ లు లాబరేటరీలు ఏర్పాటు చేస్తుంది విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భావి భారతంలో ఉత్తమ పౌరులుగా పారిశ్రామికవేత్తలుగా వాణిద్యవేత్తలుగా యువతను%స్త్ర% ప్రేరేపించే విధంగా నిలవాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ పిలుపునిస్తుంది మీ ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ గారికి ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తుంది ఈ పథకానికి మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి నర్సంపేట భారతీయ జనతా పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ దిక్కరింగ్ ల్యాబ్ ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య గారు, %దీజీవీ% నాయకులు జూలూరి మనీష్ గౌడ్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ గారు బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, సీనియర్ నాయకులు మురహరి విజయ్ గారు మండల బీజేవైఎం అధ్యక్షులు కొంకటి నవీన్ రెడ్డి, భానోత్ రాజేందర్, మండల నాయకులు కీసరి సాంబరాజు, లక్ష్మీనారాయణ గారు, కాటి హరీష్ గారు, మామిడాల రమేష్, హరికృష్ణ,గణేష్, శ్రీనాథ్, నరేష్, సంతోష్, నరేష్,భవాని శంకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు జరిగింది



# నేడు ఇంటర్ పరీక్షలకు 96.4 శాతం విద్యార్థులు హాజరు..

– ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

నేడు జిల్లాలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 96.4 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఫిజిక్స్ / ఎక్నామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (5500) మంది హాజరు కావాల్సి ఉండగా, (5304)మంది హాజరు కాగా,(196) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, సోమవారం 96.4 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఆశాల వేతనాల పెంపుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి డిమాండ్ ప్రజా గొంతుక మార్చి 17 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ వి భాగ్యలక్ష్మి కి డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చారని ఆశాలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఫిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ,ప్రమాద బీమా పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఆశలకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.ఆశాలకు 6 నెలల పిఆర్ సి ఎరియర్స్,లెప్రసీ పెండింగ్ బిల్లులు,3 రోజుల పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆశాలకు పూనమ్ క్లాత్ తో కూడిన క్వాలిటీ యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఇన్సూరెన్స్ 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కీసరి జయ,మాణిక్యమ్మ, అన్నవరపు శైలజ,పద్మ,కొండమ్మ, జ్యోతి, మీనాకుమారి, మేరీ,సిద్దమ్మ, అలివేలు,సావిత్రి, పార్వతి,లలిత,వెంకట నర్సమ్మ,యేసు మణి,అరుణ,కళ్యాణి,నాగరత్తమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లిలో మల్లన్న బీరప్ప జాతర,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మార్చ్ 17



ఈరోజు తెల్లాపూర్ మున్సిపాలిటీ లోని నాగులపల్లి లో మల్లన్న బీరప్ప జాతరలో భాగంగా మాజీ కార్పొరేటర్ తొండ అంజయ్య కురుమ జాతరలో పాల్గొనడం జరిగింది . అక్కడ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేయించి సన్మానించడం జరిగింది, ఆయనతో పాటు రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆదర్శ్ రెడ్డి మరియు తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ,తెల్లాపూర్ వైస్ చైర్మన్ మాజీ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్ బాబ్జి, రాకేష్ రెడ్డి, నరేష్ గౌడ్, సాయి రెడ్డి, మరియు గుడి పెద్దలు పెద్దాపురం ప్రభువు తదితరులు పాల్గొన్నారు వారందరినీ ఆలయ కమిటీ వాళ్ళు వచ్చిన వారందరినీ సన్మానించడం జరిగింది

# ఎస్సీ వర్గీకరణ అమలు జరగకపోతే..మాదిగలు తగిన బుద్ధి చెప్తారు

మహేశ్వరం మండల కేంద్రంలో ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో ఆరవ రోజు కొనసాగుతున్న రిలే గ్రూప్ నిరాహార దీక్షలు గ్రూప్ 1,2,3 ఉద్యోగ నియామకాలు నోటిఫికేషన్లు రావాలంటే మరో 10 ఏళ్లు పడుతుందని అప్పటి వరకు మాదిగలు నష్టపోవాల్సి వస్తుందని రేవంత్ రెడ్డి మాదిగలకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు గ్రూప్ 1, నియామకాలు వర్గీకరణ అమలు జరుగుతే మాదిగ 50 నుంచి 60 ఉద్యోగాలు వస్తాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరొకసారి మంచి మనసుతో అర్థం చేసుకుని గ్రూపు1,2,3, నియమాకాలలో వర్గీకరణ అమలు చేసి మాదిగలకు రావలసిన ఉద్యోగాలు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి ఇప్పటికే ప్రభుత్వం వర్గీకరణ లేకుండా డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకా లో వర్గీకరణ అమలు లేకపోవడం వల్ల మాదిగలకు 11 వందల ఉద్యోగాలు రావాల్సి ఉండగా మాదిగలకు మాదిగ ఉపకులాలకు 300 నుంచి 400 వరకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి దాదాపు 700 ఉద్యోగాలు మాదిగలు నష్టపోయినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వర్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఎమ్ ఎస్ వి మహేశ్వరి మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి నడికుడా అర్జున్ మాది మాజీ మండల అధ్యక్షులు తొండ జంగన్న మాదిగ పిల్ల శేఖర్ మాదిగ కుడుపు రాములు మాదిగ ఆదిరాల స్వామి మాదిగ వడ్డేమోని దాసు మాదిగ ఆశపల్లి శంకరయ్య మాదిగ తిరుమలి కృష్ణ మాదిగ ఎర్ర శేఖర్ మాదిగ కొండని మహేందర్ మాది గ యాచారం నరసింహ మాదిగ వడ్డేమాన్ ప్రదీప్ చంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు

# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న-టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట పట్టణానికి చెందిన చిలువేరు సత్యనారాయణ ఇటీవల మరణించగా ఈరోజు వారి దశదిన కర్మ కార్యక్రమాన్ని పద్మశాలి ఫంక్షన్ హాల్లో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలువేరు రజినిభారతి-రమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, మేడం కుమార్, చేన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, దేశి సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ త్యాగానికినిలువెత్తు నిదర్శనం

ముప్పై ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం

ప్రజాగొంతుక న్యూస్ మార్చ్ 17, కీసర ప్రతినిధి.





ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ రాజకీయ పార్టీలు ఆఫర్ చేసిన పదవులు, టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్టాలు , నష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందని దాని వల్లనే ఎస్సీ వర్గీకరణ స్వప్నం సాకారం అవుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. కీసర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ బుడిగె జగన్ మాదిగ, ఉపాధ్యక్షుడు తుడుం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం 7 రోజుకి నుండి నిరాహార దీక్షలు జరుగుతుంది. ఈ దీక్ష శిబిరాన్ని ముఖ్య అతిధిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ మాదిగల 70 ఏళ్ల ఆకాంక్ష అని అన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల బతుకుల్లో వెలుగులు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, కావున ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని దెబ్బతీయాలని పాలకులు ఎన్నో కుట్రలు చేసిన వాటన్నిటినీ ఛేదించి ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ కాపాడుకున్నారని అన్నారు. కొంతమంది జాతి ద్రోహులు ఇప్పటికీ పాలకులు విదుల్చితున్న ఎంగిలి మెతుకులకు ఆశపడి మంద కృష్ణ మాదిగ మీద విమర్శలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి తక్షణమే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తుడుం బాలరాజు, చినింగని సుధాకర్, ఎంకిరల నర్సింగ్ రావు, అరవింద్, ఏనూతుల నగేష్, మీసాల భాస్కర్ పొడగోళ్ళ రవి, పుంద్రు పవన్ , దానోళ్ల అభి , పుంద్రు మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ"తోకల శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండల రాజ్యతాండ లో బానోతు స్వప్న-తిరుపతి ల వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తోకల శ్రీనివాస్ రెడ్డి గారు మరియు ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏఎంసి డైరెక్టర్ దంజ్య నాయక్ గారు,క్లస్టర్ ఇంచార్జి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి గారు,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ,మండల సీనియర్ నాయకులు అజ్మీర తిరుపతి,మండల యూత్ నాయకులు ఇజ్జగిరి నరేష్,గ్రామ సీనియర్ నాయకులు బానోతు పీరయ్య,అజ్మీర తిరుపతి,భూక్య గోపి,బానోతు రాజు,నరేందర్ లు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికైన ప్రజావాణి కార్యక్రమం

ప్రజాగొంతుక,చౌడాపూర్:




సోమవారం రోజున ఉదయం పదిన్నర గంటలకు మండల కార్యాలయము లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అధికారులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభులు,ఎంపీడీవో సోమలింగం ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే తమ్ముడి కొడుకు డిన్నర్ కి వచ్చిన సీఎం

ప్రజా గొంతుక న్యూస్ప్రతిని, పటాన్చెరు మార్చి 17,

ఈరోజు పటాన్చెరులో గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మహేందర్ రెడ్డి కొడుకు డిన్నర్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు, కాంగ్రెస్ శ్రేణుల్లో, అపనమ్మకం, ఏర్పడినటువంటి గూడెం మైపాల్ రెడ్డి మరియు కాటా శ్రీనివాస్ గౌడ్ మధ్య, కొన్ని రోజులుగా వివాదం నడుస్తుంది వివాదానికి తేరాదించినట్టు సీఎం రేవంత్ రెడ్డి సమస్యను పరిష్కరించినట్టుగా ఉంది అని ప్రజలు భావిస్తున్నారు,



## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: పధానోపాధ్యాయులు ఎం ప్రకాష్.....

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:17




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్మరెడ్డి గూడెంలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడమైనది... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రకాష్ , మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప ,గొప్ప లక్ష్యాలను ఎంచుకొని.. గొప్ప, గొప్ప విజయాలు సాధించి అమ్మ,నాన్నల ఆశయాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా అన్నారు... ఈనెల 21 నుండి జరిగే 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు లిల్లీ తెరిసా, నిర్మల, రేణుక, వెంకట్ రెడ్డి, షర్ఫుద్దీన్, శ్రీనివాస్, శ్యామల , చంద్రకళ సిఆర్పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

సోమవారం రోజున రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో చౌటుప్పల గ్రామానికి చెందిన ఆరేళ్ల కిష్టయ్య అటెండర్ చనిపోయినందున గతంలో సుమారు 30 సంవత్సరాల నుండి అటెండర్ గా సేవలందించినందున ఆయన దశదిన కర్మకు అక్షరాల 50వేల రూపాయల ఆర్థిక సహాయం ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం చేతుల మీదుగా ఆరేళ్ల కిష్టయ్యకుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నర్సింహ మరియు కిష్టయ్య కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# ఆడబిడ్డలను అక్రమ కేసులలో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా..?

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చంచల్ గూడ జైలులో మహిళా జర్నలిస్టులు రేవతి తన్వి యాదవులకు పరామర్శ
హాజరైన మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, సునీత రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, దాసోజు శ్రవణ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



ఆడబిడ్డలపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టడమే ఇందిరమ్మ రాజ్యమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంచల్ గూడ జైలుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. సోషల్ మీడియాలో సీఎంను అసభ్యంగా వీడియోలు పెట్టారని ఆరోపిస్తూ మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్ లపై కేసులు పెట్టిన నేపధ్యంలో జైలులో కేటీఆర్ పరామర్శించారు. కేటీఆర్ తోపాటు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, దాసోజు శ్రవణ్ ఉన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని, వ్యతిరేకతను చెప్తే జర్నలిస్టులను అక్రమ అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రధాన మీడియాని రేవంత్ రెడ్డి మేనేజ్ చేస్తున్నాడు కాబట్టి ప్రజలు డిజిటల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని బయట పెడితే రేవంత్ రెడ్డి బాషలోనే అయన స్థానాన్ని గుర్తు చేస్తే ఈరోజు జర్నలిస్టులను జైలులో పెడితే ఎంత వరుకు న్యాయం అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ గౌడ్, ఆకుల శ్రీనివాస్ రెడ్డి, శంకర్ గౌడ్, రంజిత్ రెడ్డి, రాజ్ కుమార్ నాయక్, సరిత యాదవ్, విజయారెడ్డి, రేవతి, తన్వీ యాదవ్, శివారెడ్డి ఇలా ఇంత మంది జర్నలిస్టులను అక్రమ అరెస్ట్ చేశారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారని కెసిఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమో అన్న అపోహలో గెలిపించారని విమర్శించారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులు గుర్తుకు వచ్చేలా ఉందని అన్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రుషాన్ని వెల్లబుచుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కి దుకాణ్ ఇదేనా అని ప్రశ్నించారు. జనం నిలదీస్తే ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపుతారా జర్నలిస్టులను జైలుకు పంపుతారా అని నిలదీశారు. ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు దాడులతో వేధిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగకుతున్నారని అన్నారు. 6 గ్యారంటీ లతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడని అన్నారు. తన భార్య పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చేవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. మా పిల్లల ప్రస్తావన తీసుకుని వచ్చినప్పుడు రేవంత్కు కుటుంబం గుర్తుకు రాలేదా..? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరు మాట్లాడితే మంచిది కాదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి సిగ్గు తెచ్చుకోవాలి అని ఘాటుగా విమర్శలు గుప్పించారు. రేవతి యాదవ్ తన్వి యాదవ్ లకు కలిసి ధైర్యం చెప్పామని అన్నారు. తరఫున న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం జనం నుంచి వచ్చిన వాళ్ళం కేసులకి భయపడే వాళ్ళం కాదని హెచ్చరించారు. వంతపడే వాళ్లకు కూడా ఇదే జరుగుతుందని అన్నారు. రేవతి తన్వి యాదవులకు జరిగిందే రేపు మిగతా జర్నలిస్టులో కూడా జరగవచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజల ఆక్రుషాన్ని చూపించడమే వారు చేసిన తప్పు అని నిలదీశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయల తెలంగాణ మారిందన్నారు. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది అన్నారు. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలని పిలుపునిచ్చారు..

## బడుగు,బలహీన వర్గాలపై చిత్తశుద్ధి నిరూపించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మండల అభివృద్ధికై నాలుగున్నర కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జారే
కాంగ్రెస్ మండల నాయకుడు రాజేష్ ప్రజా గొంతుక మార్చి 17 అశ్వారావుపేట ప్రతినిధి



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన బిల్లును నేటి తెలంగాణ ప్రభుత్వం ఆమోదించడం శుభ పరిణామమని కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ హర్షం వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఎదురుచూస్తున్న బీసీ కులగణన చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యావత్ దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లుతో కాంగ్రెస్ ప్రభుత్వం వారి చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఆయన అన్నారు అదేవిధంగా రాజీవ్ యువ కిరణాల పేరుతో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు చూపించే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు 24 గంటల్లో అశ్వరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కై ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.అని అన్నారు.

## సంతానం లేని వారికి అందుబాటులో ఐవీఎఫ్ లాప్రోస్కోపిక్ అండ్ ఇన్ ఫెర్టిలిటీ సేవలు

డాక్టర్ ఏ.స్వప్న ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:

సంతానలేమితో బాధపడుతున్న వారు ఇక బాధపడాల్సిన అవసరం లేదు.ఇక నుంచి లోటస్ ఆస్పత్రిలో ఐవీఎఫ్ సేవలు అందించనున్నారు అని డాక్టర్ కాత్య అన్నారు.గతంలో ఈ ఐవీఎఫ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని నూతన టెక్నాలజీ అందుబాటులోకి రాలేదు.అందువలన ప్రజలకు అత్యధిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో లాప్రోస్కోపిక్ అండ్ ఇన్ ఫెర్టిలిటీ సెంటర్ ను లోటస్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చాం అని అన్నారు.డాక్టర్ సప్న సెంటర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ జనగామ జిల్లా మహిళలకు సంతానం లేదు అనే బాధ లేకుండా తల్లి ప్రేమను అందించాలని ఉద్దేశంతో మేము ముందు అడుగు వేశామని అందరికీ అందుబాటులో ఉంటుందని ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి,రజని తదితరులు డాక్టర్లు పాల్గొన్నారు.



# తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఎన్నికైన చింతకాయల సైదులు

అభినందనలు తెలియజేసిన మిత్రులు ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ 581 పోస్టులకు తెలంగాణ ప్రభుత్వం పరీక్షల నిర్వహించగా అందులో 1,45,000 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా 574 మంది పోస్టులకు ఎంపికయ్యారు అందులో గరిడేపల్లి లక్ష్మీ పురం గ్రామానికి చెందిన చింతకాయల సైదులు చిన్ననాటి నుండి కష్టపడి చదివే వ్యక్తిత్వమున్న వ్యక్తి ఎలాగైనా గవర్నమెంటు ఉద్యోగం కొట్టాలని పట్టుదలతో పట్టు వదలని విక్రమార్కుడు గల ప్రయత్నించి చివరకు తెలంగాణ హాస్టల్ వార్డెన్ గా ఎంపిక కాగా గరిడేపల్లి, లక్ష్మీపురం స్నేహితులు మిత్రుడు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదవతరగతి విద్యార్థులకు ప్యాడులు పెన్నులు పంపిణీ.

ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల మార్చి 17 :



హనుమకొండ జిల్లా నడికూడ మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేప మండల కేంద్రంలోని నార్లపురం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సమాచార హక్కు రక్షణ చట్టం పరకాల అధ్యక్షుడు నేరెళ్ళ అనిల్ గౌడ్ 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులు,పెన్సిల్ అందజేశారు.అనంతరం అనిల్ గౌడ్ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. నర్సంపేట ఆర్టీఐ ఉపాధ్యక్షుడు రొట్టె సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో చదివి మంచి మార్కులు సాధించి గురువులు,తల్లిదండ్రు లకు మంచి గుర్తింపు తీసుకురావాలని తెలియజేశారు.నర్సంపేట ఆర్టీఐ సభ్యులు అడ్డ సతీష్ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పింది తుచ తప్పకుండా పాటించాలని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్ లో ఉపాధ్యాయులు గర్వించే స్థాయి లో వుండాలని కోరారు. నర్సంపేట ఆర్టీఐ ప్రధాన కార్యదర్శి వల్లే రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లి దండ్రుల , ఉపాధ్యాయులు ఆశయాలను ,నెరవేర్చాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు సాయం చేసినందుకు సమాచార హక్కు రక్షణ చట్టం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని అన్నారు.

# ఎమ్మెల్యే గాంధీని కలిసిన....మసీదుబండ సీఎంసీ ఎన్క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 17 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి డివిజన్ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తాను కృషి చేస్తానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని మసీదుబండ సీఎంసీ ఎన్క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మజీద్ బండలోని పలు సమస్యలను,అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీకి పిర్యాదు చేసారు. వాటర్ ట్యాంకర్ల తో కాలనీ లో ఏర్పడిన ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని,అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులు చేపట్టాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కాలనీ వాసులు కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కాలనీలో రోడ్లను, యూజీడీ పనులు అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఎంసీ ఎన్క్లేవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ఆరంభ్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి17) సూర్యాపేట:



చిన్నారులకు ఒత్తిడి లేకుండా యూరో కిడ్స్ పాఠశాలలో మానసిక ప్రశాంతత చేకూరేలా పిల్లలకు ప్లే, నర్సరీ, ఎల్ కె జి, యూ కే జీ విద్యను బోధిస్తున్నట్లు యూరో కిడ్స్ ప్రీ స్కూల్ కరస్పాండెంట్ వాసా సాయి క్రాంతి కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాత్రి యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ఆరంభ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులు గా కె ఎస్ రెడ్డి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, అంజలి స్కూల్ కరస్పాండెంట్ అజయ్ కుమార్, త్రివేణి హై స్కూల్ కరస్పాండెంట్ హరి, హైదరాబాద్ కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ సంతోష్, న్యూ మిలీనియం హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, స్పేస్ స్కూల్ కరస్పాండెంట్ అనిల్, వైష్ణవి కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ కిరణ్, శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ జగన్, సంస్కార్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ సతీష్ పాల్గొన్నారు. సమాజంలో కుటుంబ బంధాల విలువలను పెంపొందించే విధంగా మదర్స్ డే, ఫాదర్స్ డే, ఉమెన్స్ డే, గ్రాండ్ ఫాదర్స్ డే, వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాల చిన్నారుల నుంచి ఆరు సంవత్సరాల చిన్నారుల కు బోధన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్నేషనల్ ఫ్రాంఛైస్ మోడల్ స్కూల్ యూరో కిడ్స్ పాఠశాలలు 23 సంవత్సరాలుగా బోధనను అందిస్తూ దేశ వ్యాప్తంగా 1600 బ్రాంచీలు ఉన్నాయని చెప్పారు. యూరో కిడ్స్ పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ

ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి ప్రజా గొంతుక,చౌడాపూర్:



మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి ఉద్యోగ విరమణ అభినందన సభ సోమవారం రోజున పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి తప్పనిసరి అని అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది కేవలం ఒక ప్రక్రియ మాత్రమే అని,పిల్లలకు సేవ చేయడానికి ఎప్పుడూ ముందుండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి,మండల విద్యాధికారి రామ్ చందర్,మండల ఎంపీడీవో సోమలింగం,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల పూర్వ విద్యార్థులు,వివిధ జిల్లా మండల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం వేలం డబ్బులను మిల్లర్లు జమ చేయాలి..

## – అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







2022-23 యాసంగి ధాన్యం వేలం సొమ్ము ప్రభుత్వానికి సకాలంలో జమ చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో. ధాన్యం సొమ్ము జమ పై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, 2022-23 యాసంగి ధాన్యం పంటను ప్రభుత్వం వేలం వేసిందని, ధాన్యాన్ని దక్కించుకున్న రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి వేలం సొమ్ము పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ రైస్ మిల్లర్లు కొంతమంది దాన్యం జమ చేయడం లేదని, ప్రభుత్వం అందించిన గడువులోగా కొనుగోలు చేసిన దాన్యానికి సరిపడా నిధులను తప్పనిసరిగా జమ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ఎలిగేడు

మేడ్చల్లో మార్చి 16న సాయికుమార్ చీఫ్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో జరిగిన మూడవ జాతీయస్థాయి కరాటే కుంకు పోటీల్లో సుల్తానాబాద్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మేఘన పుష్పా మీనాక్షి చరిష్మా అభినయ్ ఇండియన్ పబ్లిక్ స్కూల్లో చదువుతున్న విద్యార్థి జీ హర్షవర్ధన్లతో పాటు బాల బాలికలు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం ఎలిగేడు మండలంలోని శివపల్లె గ్రామంలోని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామనారావు స్వగృహంలో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్ మంకీ ట్విస్ట్ అకాడమీ మాస్టర్ జి సతీష్ లు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది మర్చి 17 (ప్రజాగొంతుక):

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఇందిరానగర్ లోని "మస్జీద్-ఈ- హజా దిలవర్ షా బేగం" మస్జీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ రాగం పాల్గొన్నారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ...30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చెయ్యడం ఆచారమని పేర్కొన్నారు. రాబోయే రంజాన్ పండుగను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రహీం భాయ్, షఫి భాయ్, అజ్జు భాయ్, సయ్యద్ నయీమ్, ఆఫ్జల్, ఖాసీం, మహముద్, సత్తార్, సలీం, ఇక్బాల్, ఫరీద్, యూసుఫ్, నదీమ్, అహ్మద్, ఖలీల్, ముస్లిం సోదరుల తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలంజనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశఅనుసారం నిరుపేద కుటుంబాలకు చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో కొద్దిరోజుల క్రితం నీటి సంపులో పడి మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన బాల చారి కుటుంబానికి చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న 5,000 రూపాయలు ఆర్థిక సహాయంగా ఈ సందర్భంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని నింపారు. రానున్న రోజుల్లో మండలంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, నాయకులు జంపయ్యా,దాచేపల్లి రాజయ్య, గుర్రం బాలరాజు, గంధ మల్ల కిష్టయ్య,భాస్కర్,రవి,చింతల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో తగిన చర్యలు తీసుకుంటాం

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 17 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి నియోజకవర్గం శ్రీరాంనగర్ కాలనీ ఏ,బీ,సీ, బ్లాక్ జేఏసీ. ఆధ్వర్యంలో అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రజలందరూ జీహెచ్ ఎమ్ సీ. డిప్యూటీ కమీషనర్, ఏసీపీ. ని కలిసి కో.లివింగ్ హాస్టల్స్, మెన్స్ హాస్టల్స్, వోయో రూమ్స్ , జెప్టో, ఇల్లీగల్ పార్కింగ్, ఫుట్ పాత్ ఆక్రమణ, రోడ్ మీద ట్రాన్స్ఫార్మ్ ,రోడ్ మీద వాహనాల పార్కింగ్ వలన శ్రీరాంనగర్ కాలనీ వాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, మంచినీళ్ల ట్యాంకర్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వారిమీద తగుచర్యలు తీసుకొని ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని డిప్యూటీ కమీషనర్ ని కోరుతూ వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ కమీషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో పర్యటించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజాపాలనకు నిదర్శనం ప్రజావాణి కార్యక్రమం...



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 17 (ప్రజాగొంతుక): తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్ధేశంలో అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్. ఎస్.బి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి కొండాపూర్,లింగంపల్లి, హాఫీజ్ పెట్ మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు,బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇటుక బట్టీల కార్మికుల పిల్లలకు విద్యను అందించాలి..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల సర్వేలో భాగంగా, సోమవారం రంగాపూర్ గ్రామంలోని ఇటుకబట్టీల సందర్శనసిపిఎం పార్టీ పెద్దపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఇటుకబట్టిలలో పనిచేస్తున్న కార్మికులకు వారి స్థితిగతులనుపై ఇటుకబట్టిలను సందర్శించి ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికులతో మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ.. కార్మికులను 17 నుండి 19 గంటలు పని చేపిస్తున్నారని కార్మికులు చెప్పడం జరిగింది వారి పిల్లలకు కనీసం విద్యను చెప్పించడం లేదు అని కార్మికుల చెప్పడం చెప్తున్నా పరిస్థితి ఉంది మరియు కనీస వసతులు కూడా కార్మికులకు ఇటిక బట్టలు యజమానులు సమకూరుస్తలేరు ఒకటి రెండు మినహా ఏ ఇటుక బట్టీలలో కూడా కార్మికుల పిల్లలకు విద్యను అందించడం లేదు, పని ఒత్తిడి వల్ల అనేకమంది కార్మికులు చనిపోతున్న పరిస్థితిలో కనపడుతుంది సంబంధిత అధికారులు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్మికులకు ప్రాణ నష్టం కలగకుండా అధిక పని భారం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అట్లాగే ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు తప్పకుండా విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము బట్టిలను సందర్శించిన వారిలో సిపిఎం నాయకులు మోదంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, శ్రీశైలం, ఉన్నారు

## మహిళలు పని చేసే ప్రదేశాలలో మహిళలకు భద్రత కరువైంది,భద్రత కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 17 (ప్రజాగొంతుక): మహిళలు పని చేసే ప్రదేశాలలో మహిళలకు భద్రత కరువైంది,భద్రత కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప అంతర్జాతీయ మహిళా దినోత్సవం కామ్రేడ్ వల్లెపు అనిత గారి అధ్యక్షతన మియాపూర్ లోని ముజఫర్ అహమ్మద్ నగర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ దినోత్సవానికి ముఖ్య అతిథి వచ్చిన సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ అంగడి పుష్ప మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనార్లు మద్ది కాయల లక్ష్మమ్మ,ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి మహిళా మణులు తుపాకులు చేత బట్టి నైజాం నిరంకుశ పాలనపై సమరబేరి మోగించారు.వారి పోరాట స్ఫూర్తి నేటి తరం ఎంతో నేర్చుకోవాలి. 1857సం..లో జరిగిన భారత ప్రథమ స్వాతంత్ర సంగ్రామంలో మహిళలు విరోచిత పాత్ర నిర్వహించారు.. దేశంలో మెజారిటీ ప్రజలైన శూద్రులు అస్పృశ్యులు మహిళలకు చదువు నేర్పిన మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే. ఆమె దేశానికి ఒక దిక్సూచి మార్గదర్శి స్ఫూర్తి ప్రదాత ప్రపంచ తత్వవేత్త దోపిడీ వ్యవస్థను సమూలంగా నిర్మూలించడానికి సరైన సిద్ధాంత గ్రంథాన్ని వ్రాసిన కారల్ మార్క్స్ బ్యాక్ బోన్ వెన్నెముక జెన్ని మార్క్స్... సంపన్న కుటుంబం లో పుట్టిన ఆమె సామాన్యుల జీవితాల విముక్తి కోసం సర్వస్వము ధారపోసింది.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నత విద్యావంతుడుగా చదువుకోటానికి తన గాజులమ్మి తన కన్న పిల్లలు నలుగురిని చంపుకొని ప్రపంచానికి మేధావినందించిన గొప్ప మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్. మానవసేవయే మాధవ సేవగా భావించి తన తుది శ్వాస వరకు అట్టడుగు పేదలకు ఆరోగ్య సేవలు అందించిన గొప్ప మాతృమూర్తి మదర్ తెరిసా. కాకతీయ సామ్రాజ్యంపై కత్తిగట్టి అడవిని రక్షించి ఆదివాసులకి అప్పగించిన వీరనారీమణులు సమ్మక్క సారలమ్మలు మనకు స్ఫూర్తి ప్రదాతలే.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ ఎజెండాను పకడ్బందీగా అమలు చేస్తుంది ప్రధానంగా ఈ 11 ఏళ్ల కాలంలో మహిళలపై 250 రేట్లు హింస పెరిగింది డబుల్ ఇంజన్ సర్కార్ గా ఉన్న బిజెపి పరిపాలనలోని మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగింపు జరిగింది దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ పల్లెత్తు మాట మాట్లాడలేదు. ఆ రాష్ట్రం వైపు తొంగి చూడలేదు పొద్దున లేస్తే భారత్ మాతాకీ జై అని వల్లించే వాళ్ళు ఈ దేశ మహిళలు మాతలు కారట, కానీ పేపర్ పై గీసిన బొమ్మలను పూజిస్తూ నిలువెత్తు అంబలను ద్వేషిస్తూ అణిచివేస్తూ క్రూరమైన లైంగిక హింసకు గురి చేస్తున్నారు.యూపీ లో మనీషా వాల్మీకి అనే దళిత యువతిని ఎంతటి దారుణమైన చిత్రహింసల గురి చేశారో దేశం కళ్లారా చూసింది.నలుగురు యువకులు గ్యాంగ్ రేప్ కు పాల్పడితే ఆ మహిళను నడుములు విరిచి నాలుక కోసేసి చిత్రహింసలు పెట్టారు. 14రోజుల తర్వాత ఆమె మరణిస్తే యూపీ బిజెపి ప్రభుత్వం కనీసం శవాన్ని కూడా తల్లిదండ్రులకు ఇవ్వలేదు గ్యాంగ్ రేప్ కు పాల్పడిన దుండగులు జైలు నుంచి విడుదల కాగానే పూలదండలు వేసి ఘనంగా సత్కరించింది గ్యాంగ్ రేపిస్టులను అత్యాచారాలకు పాల్పడ్డ దుండగులను అత్యంత ఎక్కువ గౌరవించే నీచపు సంస్కృతి బిజెపి పాలనలో పెరిగింది గుజరాత్ లో జరిగిన బిలీకిస్ బాను హత్య కేసులో నిందితులను 11 మందిని గౌరవ సత్కారం చేసింది. మహిళల్ని హత్య చేసిన వాళ్లను అత్యాచారం చేసిన వాళ్లను సత్కరించే సంస్కృతి ఆర్ఎస్ఎస్ బిజెపికి చెల్లుతుంది. మహిళా సంఘాలను సంఘటితం చేసి మహిళా వ్యతిరేక విధానాలకు పాల్పడిన ప్రభుత్వాలకు భవిష్యత్ లో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డి డబ్ల్యు రాష్ట్ర నాయకులు జి శివాని, శ్రీలత, ఈశ్వరమ్మ ఇందిరా రమ, అమృత,వీరమని, భవాని, సాయమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు



## కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి : ఇరుకుల్ల వీరేశం2024-25 విద్యాసంవత్సరం 10 వ తరగతి విద్యార్థులకు ఘనం గా వీడ్కోలు పలికారు.భవిష్యత్తులో ఎదగాలంటే విధ్య యొక్క ప్రాముఖ్యత గురించి, భవిష్యత్తు ఎలా నిర్మించు కోవాలి దానికి 10వ తరగతి పునాది గా ఎలా ఉంటుంది అనే విషయాల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. దాసరి పద్మ హన్మయ్య 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయలు బహుమతి ఇస్తాను అని ప్రకటించిన సంగతి గుర్తు చేసి ఈ సారి కనీసం ఐదుగురు విధ్యర్తులైన లక్ష రూపాయలు బహుమానం గెలవాలి అని కోరుకున్నట్టు ఓదెల ఎంఈఓ, పాఠశాల హెడ్మాస్టర్ వై. రమేష్ తెలిపారు.



## పొత్కపల్లి ప్రభుత్వ విద్యార్థుల క్షేత్ర పర్యటన..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంకేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా.పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లి విద్యార్థులు క్షేత్ర పర్యటన చేశారు.ఇందులో భాగంగా రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ఆర్ ఎఫ్ సి ఎల్, జేఎంటూ మంథని ఇంజనీరింగ్ కళాశాల ను సోమవారం సందర్శించారు.ఈ కార్యక్రమంలో 80 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు . రైతులు పంట పండించడానికి అవసరమగు యూరియా, అమ్మోనియా తయారీ అయ్యే విధానాన్ని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన యూరియా తయారీకి సంబంధించిన విధివిధానాలు, రోజువారి ఉత్పత్తి సామర్థ్యం, ఫ్యాక్టరీ స్థితిగతులు, కార్మికుల పని తీరు గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. ఫ్యాక్టరీకి ఏ విధంగా అమ్మోనియా గ్యాస్ వస్తుంది, కంప్రెస్డ్ నేచురల్

గ్యాస్ ఏ విధంగా వస్తుంది, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నీటిని ఏ విధంగా తీసుకొస్తా రనే విషయాలను క్షుణ్ణంగా అడిగి అవగాహన కల్పించారు, అత్యవసర ఫైర్ సిబ్బంది ఇచ్చిన డెమోను చూసి విద్యార్థులు ఫైర్ బ్రిగేడర్స్ యొక్క పనితీరును తెలుసుకున్నారు. ఫైర్ సిబ్బంది నిర్వహించిన ఫైర్ ఇంజన్ల డెమో విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది..

అలాగే జేఎన్టీయూ మంథనిలో మౌళిక వసతులు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ ల్యాబ్స్ సందర్శించారు.విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా పరిసరాల పరిశీలన ద్వారా నైపుణ్యాలు మెరుగవుతాయనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాషబోయిన సాంబయ్య

ఉపాధ్యాయులు వై. శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్, రమేష్, జైపాల్ రెడ్డి, రఘుపతి, రామకృష్ణ, అమృత కిషోర్, తోట రవిందర్, పద్మావతి, ఇ.శ్రీనివాస్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంతానం లేనివారు బాధపడాల్సిన అవసరం లేదు..

### అందుబాటులో ఐవీఎఫ్..

### లాప్రోస్కోపిక్ అండ్ ఇన్ ఫెర్టిలిటీ సేవలు..!



ప్రజా గొంతుక జనగామ:సంతానలేమితో బాధపడుతున్న వారు ఇక బాధపడాల్సిన అవసరం లేదు.. ఇక నుంచి లోటస్ ఆస్పత్రిలో ఐవీఎఫ్ సేవలు అందించనున్నారు అనిడాక్టర్ కాత్య అన్నారు.గతంలో ఈ ఐవీఎఫ్ సెంటర్ను ఏర్పాటు చేశామని నూతన టెక్నాలజీ అందుబాటులోకి రాలేదు. అందువలన ప్రజలకు అత్యధిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో లాప్రోస్కోపిక్ అండ్ ఇన్ ఫెర్టిలిటీ సెంటర్ ను లోటస్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చాం అని అన్నారు.డాక్టర్ సప్న సెంటర్ను ఉద్దేశించి మాట్లాడుతూ జనగామ జిల్లా మహిళలకు సంతానం లేదు అనే బాధ లేకుండా తల్లి ప్రేమను అందించాలని ఉద్దేశంతో మేము ముందు అడుగు వేశామని అందరికీ అందుబాటులో ఉంటుందని ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి, రజని తదితరులు డాక్టర్లు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ సామాజిక ప్రజావేదిక...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం కింద 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-2024 సంబంధించి ఉపాధి హామీ పథకం కింద నిర్వహించిన వివిధ పనుల గురించి చర్చించారు. ఈ సంవత్సరంలో రూ. 2200 నగదు రికవరీ గుర్తించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ కాలిందిని, స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి, ఏవివో కొమరయ్య, శరత్ కుమార్, ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
మంగళవారం 18 మార్చి 2025

# ఘనంగా యూత్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు......

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ,చేర్యాల, బచ్చన్నపేట మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ లు పాల్గొని శాలువలతో సన్మానించి సత్కరించారు. అనంతరం కేక్ లు కట్ చేపించారు. పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రాధాన్యత ఉంటుందని,యువత రాజకీయాలలో రాణించి, సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా సందీప్, ఆముదాల మల్లారెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, చింతకింది మురారి, నీల రమేష్, ఉపేందర్ రెడ్డి, హరికృష్ణ, జంగిటి సిద్ధులు, జంగిటి నరేష్, నల్ల మహేందర్, దేవరకొండ రమేష్, అఖిల్ మాల ,అభి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.







